# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 1-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 158 పేజీలు:6 వెల: రూ.1/-


## పూర్వ ప్రధాని శ్రీ మొరార్ జీభాయిదేసాయికి శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28పూర్వ ప్రధాని శ్రీ మొరార్ జీభాయి దేసాయి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ని ఘటించారు. భారతదేశం యొక్క స్వాతంత్ర్య సమరాని కి శ్రీ మొరార్ జీభాయి దేసాయి అందించినటువంటి తోడ్పాటు ను, అలాగే ఒక గొప్ప పరిపాలనవేత్త గా కూడాను ఆయన ను ప్రధాన మంత్రి స్మరించుకొన్నారు.మన పూర్వ ప్రధాని శ్రీ మొరార్ జీభాయి దేసాయి కి ఇదే శ్రద్ధాంజలి. భారతదేశ స్వాతంత్ర్య సమరాని కి ఆయన అందించిన తోడ్పాటు కు గాను మరియు ఒక విశిష్ట పరిపాలనవేత్త గాను ఆయన ను స్మరించుకోవడం జరుగుతున్నది. అత్యవసర పరిస్థితి ని ప్రతిఘటించడం లోను, అత్యవసర పరిస్థితి అనంతర కాలం లో దేశాని కి సారథ్యాన్ని వహించడం లోను ఆయన పోషించినటువంటి పాత్ర ఆదర్శప్రాయమైనటువంటివిగా ఉన్నాయి.” అని పేర్కొన్నారు.

## విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో పెను మార్పులు

### -ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో 5జీ, కృత్రిమ మేధాశక్తి వంటి టెక్నాలజీల వల్ల పెను మార్పులు వస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యల్లో కృత్రిమ మేధాశక్తి తో పరిష్కరించగలిగిన 10 సమస్యలను గుర్తించాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే లక్ష్యాన్ని సాధించడానికి టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ చేరేవిధంగా చేయడం కోసం ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత “సామర్థ్యాన్ని వెలికి తీయడం : టెక్నాలజీని ఉపయోగించుకుంటూ సులువుగా జీవించడం” అనే శీర్షికతో జరిగిన వెబినార్‌లో మోదీ మాట్లాడారు. డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ చేరేవిధంగా చేయడం కోసం ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిన్న తరహా వ్యాపార సంస్థలు నిబంధనలను పాటించడం కోసం చేయవలసిన ఖర్చులను తన ప్రభుత్వం తగ్గించాలనుకుంటోందని తెలిపారు. తొలగించదగిన అనవసరమైన ఖర్చుల జాబితాను తయారు చేయాలని పారిశ్రామిక రంగాన్ని కోరారు. తన ప్రభుత్వం ఇప్పటి వరకు 40,000 కాంప్లియెన్స్ కాస్ట్‌లను తొలగించిందని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో 5జీ, కృత్రిమ మేధాశక్తి వంటి టెక్నాలజీల వల్ల పెను మార్పులు వస్తాయన్నారు. ప్రజల జీవితాల్లో నాణ్యమైన మేలు రకపు మార్పులను తీసుకొచ్చే విధంగా టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. పన్ను విధింపు, చెల్లింపు, మదింపు విధానాలను సంస్కరించినట్లు తెలిపారు. వ్యక్తులు సుదూరంగా ఉంటూ, ప్రత్యక్షంగా హాజరవ్వాల్సిన అవసరం లేకుండా పని చేసేలా దీనిని తీర్చిదిద్దినట్లు తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఈ విధానాలు ఉపయోగపడతాయన్నారు. ఒక దేశం-ఒకే రేషన్ పథకానికి కూడా ప్రాతిపదిక టెక్నాలజీయేనని చెప్పారు. ప్రత్యక్ష పన్నుల సంస్కరణల్లో భాగంగా అమల్లోకి తీసుకొచ్చిన ఫేస్‌లెస్ అసెస్‌మెంట్ స్కీమ్ గురించి మోదీ ప్రస్తావించారు. సమర్థత, పారదర్శకత, జవాబుదారీతనం ఆధారంగా ఈ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.

## ఆదానీ కంపెనీలపై ఈడీ, ఐటీ దాడులు చేయించాలి : గజ్జెల కాంతం డిమాండ్

కరీంనగర్, ఫిబ్రవరి 28: దేశ సంపదను దోచుకున్న ఆదానీ కంపెనీ ల మోసాలపై కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో దాడులు చేయించాలని అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని శ్వేత హోటల్‌లో జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలోని పేదల సంపద పెద్దల చేతుల్లోకి పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

తమ అనుకూల కార్పొరేట్ శక్తులైన ఆదానీ, అంబానీలకు ప్రధాని నరేంద్ర మోదీ(ఔజీతీవనిటతీజీ ఓనీటతి), హోం మంత్రి అమిత్‌షా (ంఎతిబి బష్టజీష్ర)అప్పనంగా దోచిపెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో అతి తక్కువ సమయంలో ప్రపంచ కుబేరుడిగా ఆదానీ ఎదగడానికి పరోక్షంగా మోదీ, అమిత్‌షా సహకారం ఉందని ఆరోపించారు. పేద ప్రజలు ఒక్కో రూపాయి పోగేసి ఎల్ఐసీ(ఒఎఅ), ప్రభుత్వ బ్యాంకుల్లో దాచుకున్న రూ. 2లక్షల కోట్లను రుణాల రూపంలో ఆదానీ కంపెనీలను కట్టబెట్టారన్నారు. ఇటీవలి కాలంలో ఆదానీ కంపెనీ మోసాలపై హిడెన్ బర్గ్ కథనం రాయడంతో ఆదానీ గ్రూప్ రూ. 10లక్షల కోట్ల దాకా నష్టపోయిందని పేర్కొన్నారు. దీంతో ఎల్ఐసీ, బ్యాంకులు తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. పేద ప్రజలు దాచుకున్న డబ్బును ఆదానీ గ్రూప్‌లో పెట్టుబడులుగా ఎలా పెడతారని, రుణాలుగా ఎలా ఇస్తారని మండిపడ్డారు. విపక్ష రాష్ట్రంలో మంత్రులు, రాజకీయ నాయకుల మీద దాడులు చేపిస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఆదానీ కంపెనీల మీద ఎందుకు దాడులు చేయించడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

రాష్ట్రంలో మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే బీజేపీ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. ఆ పార్టీకి ఇప్పటికే దేశంలో, రాష్ట్రంలో పతనం మొదలైందని చెప్పారు. యూనివర్సిటీ, కాలేజీలో ఎదురయ్యే సమస్యలను విద్యార్థులు పోలీసులకు, ప్రజా సంఘాలు, మీడియాకు తెలియజేసి పరిష్కరించుకోవాలని, ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. బైరి నరేశ్ మీద పోలీసు సమక్షంలో దాడులు చేసిన ఆర్ఎస్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు సుద్దాల లక్ష్మణ్, కొండ్ర సంపత్, ఉపాధ్యక్షుడు ఆనంద్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్కే సుల్తాన పాల్గొన్నారు.







నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ ప్రవిమల ఖ్యాతిని గురిసెను-
ప్రవచించగ భువిజనులకు బౌద్ధమతంబున్
నవజులజా తౌష్ట్రలు-డా
రవి-బుద్ధిస్టుల గురువు-దలైలామాపై !!

(మార్చి 1 ఆరవ బుద్ధిస్టు గురువు సయాంగ్‌తవాంగ్ జననం)

-రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


## మార్చి 1న కామారెడ్డి జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 28: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధి బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొనున్నారు. ఉదయం బేగంపేట నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి బాన్సువాడ పట్టణంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు 10.40 గంటలకు చేరుకుంటారు.

అనంతరం అక్కడి నుంచి కాన్వాయ్‌లో 10.55 గంటలకు తిమ్మాపూర్‌లోని తిరుమల వేంకటేశ్వర ఆలయానికి చేరుకుంటారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో సీఎం కేసీఆర్ స్వయంగా పాల్గొంటారు. అనంతరం ఇక్కడే ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్రమానికి హాజరవుతారు. బ్రహ్మోత్సవ క్రతువులో పాల్గొన్న అనంతరం సీఎం కేసీఆర్ హైదరాబాద్‌కు హెలీకాప్టర్‌లో పయనమవుతారు. తిరిగి బాన్సువాడ నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.15 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని సీఎంవో తెలిపింది. దాదాపు రెండున్న గంటల పాటు సీఎం కేసీఆర్ పర్యటన కొనసాగనున్నది.

సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. బాన్సువాడ పట్టణంతో పాటు, ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను సీఎం ప్రత్యేక వ్యక్తిగత రక్షణ బృందం, డాగ్ స్కాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. కృతజ్ఞత సభ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు వేదికను సిద్ధం చేస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## స్వచ్ఛ భారత్‌లో మరోసారి సత్తాచాటిన తెలంగాణ..! హర్షం వ్యక్తం చేసిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 28: స్వచ్ఛ భారత్ అవార్డులో మరోసారి తెలంగాణ సత్తాచాటింది. స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం ప్రతి మూడు నెలలకోసారి ప్రకటిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డుల్లో రెండు వేర్వేరు విభాగాల్లో.. తొలి మూడుస్థానాలతో నెంబర్ వన్‌గా నిలిచింది. అక్టోబర్ ? డిసెంబర్-2022 త్రైమాసికానికి స్వచ్ఛ భారత్ ఎంపిక చేసిన రెండు విభాగాల్లోనూ అవార్డులు వరించాయి. స్టార్ త్రీ విభాగంలో తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా, జగిత్యాల జిల్లాలు తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. కేరళలోని కొట్టాయం మూడో స్థానంలో నిలిచింది. స్టార్ ఫోర్ విభాగంలో తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల, రెండోస్థానంలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్, తెలంగాణలోని పెద్దపల్లికి మూడోస్థానం దక్కింది. గతంలోనూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రకటించే ప్రతి అవార్డుల్లోనూ తెలంగాణ మొదటి మూడు స్థానాల్లో నిలుస్తూనే ఉంది.

సీఎం కేసీఆర్ వల్లే అవార్డులు : మంత్రి ఎర్రబెల్లి

స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డులపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందించారు. అవార్డులు రావడంలో రాష్ట్రస్థాయిలో కార్యదర్శి నుంచి గ్రామస్థాయి సిబ్బంది అందరి కృషి ఉందన్నారు. ఈ సందర్భంగా హన్మకొండలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్రం నిధులు ఇవ్వకున్నా.. అవార్డులు ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన పల్లె ప్రగతి వంటి వినూత్న కార్యక్రమాలతోనే అవార్డులు దక్కుతున్నాయన్నారు. నిధులు, విధులు ఇచ్చి స్థానిక సంస్థలను బలోపేతం చేస్తున్నారన్నారు.

అలాగే ముఖరా కే గ్రామ సర్పంచ్ మీనాక్షికి జాతీయ అవార్డు వచ్చినందుకు మంత్రి ఎర్రబెల్లి అభినందనలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముఖరా కే గ్రామానికి, సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శి, వార్డు సభ్యులు, సిబ్బంది కృషి, ప్రజల సహకారంతో అవార్డులు రావడం కొత్తేమి కాదన్నారు. దేశంలోనే నంబర్ వన్ గ్రామంగా అభివృద్ధిలో నిలిచిందని ప్రశంసించారు. బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామంగా అవార్డు గెలిచిందన్నారు. కేంద్ర ప్రకటించే అవార్డుల్లో గ్రామం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి మీనాక్షి చేతుల మీదుగా అందుకోనుండడం సంతోషించదగ్గ విషయమన్నారు.

## పాడి రైతులకు ప్రభుత్వం చేయూత : మంత్రి తలసాని

హైదరాబాద్, ఫిబ్రవరి 28:తెలంగాణలో అత్యధికంగా జీవనాధారంగా కొనసాగుతున్న పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ (ఓతినితిబవితీ ఎజీశ్రీజీబజీనితి) తెలిపారు. మంగళవారం హోటల్ మ్యారియట్ లోని కన్వెన్షన్ సెంటర్ లో కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ స్టార్టప్ కాంక్లేవ్ లో పాల్గొని మాట్లాడారు. ముందుగా వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కేంద్ర మంత్రి పరషోత్తం రూపలాతో కలిసి ప్రారంభించారు.




అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తలసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ (అఓ ఐఅఖీ) నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పాడి రైతులకు అనేక విధాలుగా చేయూత ను అందించి అభివృద్ధి కి తోడ్పడిందని వివరించారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు నష్టాలలో ఉన్న విజయ డెయిరీ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో నేడు రూ. 800 కోట్ల టర్నోవర్ కు చేరుకుందని చెప్పారు. సబ్సిడీపై దాణా సరఫరా, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు.

ప్రజాదరణ కలిగిన విజయ డెయిరీ ఉత్పత్తులను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో నూతన ఔట్ లెట్ లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వీటితో అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా స్వయం ఉపాధి(బవశ్రీట వఎజూశ్రీనీఎవనిబి) అవకాశాలు కూడా లభిస్తున్నాయని వివరించారు. రూ.రూ. 250 కోట్ల వ్యయంతో నూతనంగా మెగా డెయిరీ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన గొల్ల, కురుమలకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేయడంతో రాష్ట్రంలో గొర్రెల సంపద గణనీయంగా పెరిగిందన్నారు.

అందుబాటులో కి నూతన పరిజ్ఞానం వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ సోమా భరత్ కుమార్, షీప్ ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అధర్ సిన్హా, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్ తదితరులు ఉన్నారు.

## అపోహలు సృష్టించే వారిని నమ్మవద్దు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28:వెనుకబడ్డ పాలమూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే



కొందరు అపోహలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఇటువంటి వారి పుకార్లను నమ్మవద్దని కోరారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని దివిటిపల్లి వద్ద ఐటీ కం మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ కారిడర్‌లో విద్యార్థులతో మంత్రి సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ సమైకాంధ్ర పాలనలో తెలంగాణ గ్రామాలు వీధిన పడి వలసల పాలయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జిల్లా రూపురేఖలు మార్చాలన్న లక్ష్యంతో ఉపాధి కల్పనపై దృష్టిని సారించమని వెల్లడించారు. ఇందులో భాగంగా 20 చిన్న పాటి సాఫ్ట్‌వేర్ సంస్థలను తీసుకు వచ్చామని తెలిపారు. జర్మనీ, చైనాల తరువాత ప్రపంచంలోనే అతిపెద్ద పరిశ్రమ లిథియం సెల్ అమర్ రాజా కంపెనీని తీసుకువచ్చామని పేర్కొన్నారు. అయితే కొందరు ఈ కంపెనీ వల్ల కాలుష్యం ఏర్పాడుతుందని స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. చమురు అడుగంటిన సమయంలో అమర్ రాజా లాంటి కంపెనీ ఎంతో అవసర మని మంత్రి వెల్లడించారు. త్వరలో ఎన్నారైలతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించి పెట్టుబడులను ఆహ్వానిస్తామని తెలిపారు. భ్రమలు, భయాలు సృష్టించే వారి వలలో పడొద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఫలాలనిచ్చే సమయంలో వాటిని అడ్డుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. దివిటిపల్లి వద్ద స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేస్తామని,పాలమూరులో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

## నేశనల్ సైన్స్ డే సందర్భంలో శాస్త్రవేత్తలు మరియు నూతన ఆవిష్కరణ కర్త లుఅందరికీ శుభాకాంక్షల ను వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28జాతీయ విజ్ఞాన శాస్త్ర దినం సందర్భం లో శాస్త్రవేత్త లు మరియు నూతన ఆవిష్కరణ కర్త లు అందరికీ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు.

“నేశనల్ సైన్స్ డే సందర్భం లో శాస్త్రవేత్త లు మరియు నూతన ఆవిష్కరణ కర్త లు అందరికీ నా శుభాకాంక్షలు. విజ్ఞాన శాస్త్ర జగతి లో భారతదేశం ఎన్నో ముందంజల ను వేసుకొంటూ సాగిపోతున్నది; పరిశోధనల కు మరియు నూతన ఆవిష్కరణల కు దారి తీసేటటువంటి ఒక ఇకో-సిస్టమ్ ను పెంచి పోషిస్తున్నది కూడాను.” అని పేర్కొన్నారు.

## బైంసాలో ఆర్ఎస్ఎస (ర్యాలీ) మార్చ్ కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బైంసాలో ఆర్ఎస్ఎస్ మార్చి 5న తలపెట్టిన (ర్యాలీ) మార్చ్ కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బైంసాలో నిర్వహించే ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు కొన్ని షరతులతో కూడిన అనుమతినిచ్చింది. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ర్యాలీ నిర్వహించాలని ఆదేశించింది. 500 మంది మాత్రమే ర్యాలీలో పాల్గొనాలని సూచించింది. మసీదుకు 300 మీటర్ల దూరంలో ర్యాలీ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ఎటువంటి క్రిమినల్ హిస్టరీ లేనివారు మాత్రమే ర్యాలీలో పాల్గొనాలని ఆదేశించింది. మసీదు దగ్గర ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ర్యాలీలో పాల్గొనేవారు ఎటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకూడదని సూచించింది. వివరాల్లోకి వెళితే.. బైంసాలో మార్చి 5న ఆర్ఎస్ఎస్ మార్చ్‌కి అనుమతినివ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నగర శారీరకోత్సవం పేరుతో ర్యాలీకి ఆర్ఎస్ఎస్ ప్లాన్ చేసింది. ఇటీవల శివాజీ జయంతి నాడు చేద్దామనుకున్న ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో హైకోర్టులో అర్ఎస్ఎస్ పిటిషన్ వేసింది. మార్చి 5న ర్యాలీ చేసేందుకు పోలీసులు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఇప్పటికే ఖీూ ర్యాలీకి అనుమతి నిరాకరించిన బైంసా పోలీసులు ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా అనుమతి నిరాకరించినట్లు పోలీసులు హైకోర్టుకు తెలిపారు. ఇంటెలిజెన్స్ నివేదికను హైకోర్టుకు సమర్పించిన ప్రభుత్వ తరుపు న్యాయవాది.. రెండు సంవత్సరాల క్రితం బైంసాలో జరిగిన మత ఘర్షణలు వలన ప్రాణ నష్టం జరిగిందని కోర్టుకు వివరించారు. బైంసా అత్యంత సున్నిత, సమస్యాత్మక ప్రాంతమని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. మరోవైపు పిటిషనర్ తరపు న్యాయవాది తమ వాదనలు బలంగా వినిపించారు. టిప్పు సుల్తాన్ పుట్టినరోజు ర్యాలీకు సైతం పోలీసులు అనుమతి ఇచ్చిన బైంసా పోలీసులు, ర్యాలీకి అనుమతి నిరాకరించారని పిటిషనర్ తరపు న్యాయవాది తమ వాదనలు వినిపించారు. బైంసా భారత దేశంలోనే ఉందని, వెలుపల ప్రాంతం కాదని ర్యాలీకి అనుమతి ఇవ్వాలని వాదనలు వినిపించారు. వాద, ప్రతివాదనలు విన్న హైకోర్టు బైంసా మార్చ్‌కు షరతులతో కూడిన అనుమతినిచ్చింది.

## వృద్ధుల సంరక్షణ కేంద్రం సూపర్.. వృద్ధులతో కలిసి క్యారమ్స్ ఆడిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 28:తెలంగాణలోని తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం వయో వృద్ధులతో కలిసి కేటీఆర్ సహపంక్తి భోజనం చేశారు.


ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వృద్ధుల సంరక్షణ కేంద్రం చాలా బాగుందని ప్రశంసించారు. సౌలత్‌లు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. మలిసంధ్యలో ఆదరణకు నోచుకోలేక నిలువనీడ కరువవుతున్న వృద్ధులకు చివరి దశలో ఆత్మ గౌరవంతో బతికేందుకు ఈ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని వయోవృద్ధులకు ఉపయోగకరంగా ఉండేలా తీర్చిదిద్దిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మంత్రి కేటీఆర్ అభినందించారు.

### వృద్ధులకు కేటీఆర్ ఆప్యాయ పలుకరింపు..

సంరక్షణ కేంద్రంలోని వృద్ధులను కేటీఆర్ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ వస్తుందా అంటూ అడిగారు. వృద్ధులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ ఆడారు. రూ. 40 లక్షల వ్యయంతో 25 బెడ్ల సామర్థ్యంతో ఈ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, డీఐజీ రమేష్ నాయుడు, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా విద్యాధికారి ఎ రమేష్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నా జీవితంలో పెట్లబుర్జు హాస్పిటల్‌కు ప్రత్యేక స్థానం : ఎంపీ సంతోష్ కుమార్



హైదరాబాద్, ఫిబ్రవరి 28: తన జీవితంలో పెట్లబుర్జు హాస్పిటల్‌కు ప్రత్యేక స్థానం ఉందని ఎంపీ సంతోష్‌కుమార్ అన్నారు. తాను పుట్టిన పెట్లబుర్జు దవాఖాన అభివృద్ధికి గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. కోటి కేటాయించారు. ఇందులో భాగంగా తొలి విడుతగా రూ. 50లక్షల మంజూరు పత్రాన్ని మంగళవారం ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాలతికి అందజేశారు.

మిగతా రూ. 50లక్షలను వచ్చే ఆర్థిక సంవత్సరం నిధుల నుంచి విడుదల చేయనున్నట్లు ఎంపీ తెలిపారు. పెట్లబుర్జు ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని, తనతో పాటు తన మిత్రులు కూడా ఆసుపత్రి అభివృద్ధికి సహకరించేలా కృషి చేస్తానని ఎంపీ సంతోష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఎంపీ సంతోష్ కుమార్ తాను జన్మించిన దవాఖాన అభివృద్ధిపై చూపించిన ఆసక్తి మిగతా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అసమానతలు, వివక్ష భావనలు అశాంతికి ఆజ్యం పోస్తున్నాయా?..!

## (01 మార్చి "శూన్య వివక్ష దినం(జీరో డిస్క్రిమినేషన్ డే)" సందర్భంగా)

మానవ సమాజం 'వివక్ష(డిస్క్రిమినేషన్)' అనబడే భయంకర వ్యాధితో బాధపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా అసమానతల వీడలు, విచక్షణ భావనలు రాజ్యమేలుతున్నాయి. జాతి, మత, కుల, వర్ణ, వర్గ, లింగ, వైకల్య, వృత్తిపరమైన విచక్షణలతో మానవాళి సతమతమవుతున్నట్లు నిర్ధారించిన ఐక్యరాజ్యసమితి 2013 డిసెంబర్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 01 మార్చి రోజున "జీరో డిస్క్రిమినేషన్ డే లేదా శూన్య విచక్షణ దినం"గా పాటించుట ఆనవాయితీగా మారింది. విచక్షణారహిత సమాజంలో ప్రతి వ్యక్తి గౌరవ మర్యాదలకు భంగం కలుగకుండా అందరూ సమానమనే భావన వర్ధిల్లేలా శూన్య విచక్షణ దినం కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మానవాళి అందరూ ఒక్కటే అనే సహకార, సమన్వయ ఆలోచనలతో పాటు మానవ హక్కుల పరిరక్షణే ప్రపంచ శాంతి సామరస్యాలకు పునాదులనే అవగాహన కల్పించుట తక్షణ అవసరమని ఐరాస భావించడంతో సముచితంగా ఉన్నది. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడడం, బలహీనులను బలవంతులుగా చేయడం, సోషన్ ఇన్‌క్లూషన్ ద్వారా సహనశీల మానవసమాజ స్థాపన జరుగుతుందని నమ్మాలి.

### అసమానతలు, వివక్ష గోడలు:

పుట్టుకతో ఎవ్వరూ బలహీనులు కారు. కుల మతాలు మనల్ని అడిగిరావు. ధనవంతుల కుటుంబంలో మాత్రమే జన్మించడం వీలుకాదు. చర్మం రంగు మన అనుమతులను అడగదు. అమ్మానాన్నల్ని ఎంపిక చేసుకునే వెసులుబాటు లేదు. ఈ మానవ జన్మకు పరిమితులు ఎన్నో. నిమ్నకులమని, ఏదో మతమని, తోలు నల్లగా ఉందని, నిరక్షరాస్యుడని మనిషికి మనిషికి మధ్య అంతరాల అహంభావ గోడల్ని కడితే అవి అసాధారణ అశాంతియుత పరిణామాలకు దారి తీస్తూనే ఆందోళనలకు ఆజ్యం పోస్తాయని మానవ చరిత్ర పలు మార్లు రుజువు చేసింది. ఏదో ఒక కారణంతో పక్షపాత బుద్ధితో మనుషుల మధ్య అసమానతలు పెంచడం నేరసమానమే. వివక్షను పోషిస్తే సమాజంలో అశాంతి మంటలు రేగుతాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయ, లింగ, విద్య, జాతి, వైకల్య, అనారోగ్య, ఆదాయ, కుల మత వివక్షలతో తల్లడిల్లుతున్న సమాజం ఎన్నటికీ శాంతి గొడుగులు పట్టడం వీలుకాదు.

### నేరరహిత సమాజంతోనే ప్రాణ రక్షణలు:

ప్రపంచ ఏయిడ్స్ దినం ప్రేరణగా "యూయన్‌ఏయిడ్స్" డైరెక్టర్ ప్రవేశ పెట్టిన శూన్య వివక్ష దినం వేదికగా హెచ్‌ఐవి/ఏయిడ్స్, మశూచి, క్షయ లాంటి వ్యాధుల బాధితులను దూరం పెట్టకుండా, వెలివేయకుండా వారిని సహితం సాధారణ మనుషులుగా చూడగలిగే రోజులు రావాలని ప్రజల్లో ప్రచారం/అవగాహన నిర్వహించాలి. విచక్షణారహిత సమాజ స్థాపనకు విద్యావంతులు గళం విప్పాలి, అవగాహన పెంచాలి. ప్రపంచ మానవాళిలో 70 శాతం వరకు వివక్షను అనుభవిస్తున్నట్లు తేలింది. కరోనా కాలంలో కూడా సమాజం టీకా విచక్షణను చవి చూసింది. సామాజిక అసమానతల మూలంగా 2030 నాటికి ఏయిడ్స్ రహిత సమాజ స్థాపన అసాధ్యంగానే తోస్తున్నది. శూన్య వివక్ష దినం-2023 నినాదంగా "ప్రాణ రక్షణ : నేరరహిత సమాజం(సేవ్ లైఫ్ : డిక్రిమినలైజ్)" అనబడే అంశాన్ని తీసుకోబడింది. ప్రతి 8 మంది హెచ్‌ఐవి రోగుల్లో ఒకరు వైద్య సదుపాయాలకు దూరంగా వివక్ష విషవలలో కొట్టుమిట్టాడుతున్నారు. రంగు రంగుల సీతాకోకచిలుక లోగో కలిగిన శూన్య వివక్ష దినం వేదికగా సమానత్వ సాధనకు, సమాజ సమైక్య భావనలు మొలకెత్తడానికి అందరం చేయి చేయి కలిపి, మానవ హారం పడుతూ నిరంతరం కృషి చేయాలి.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాలో రూ.6500 కోట్ల పెట్టుబడితో 7 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించిన శ్రీ నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాలోని చిత్బాడా గ్రామంలో 6500 కోట్ల పెట్టుబడితో 7 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గడ్కరీ మాట్లాడుతూ బల్లియా లింక్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంతో లక్నో నుంచి పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా కేవలం నాలుగున్నర గంటల్లో పాట్నా చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. బల్లియా నుండి బక్సర్‌కు అరగంటలో, బల్లియా నుండి ఛప్రాకు ఒక గంటలో, బల్లియా నుండి పాట్నాకు ఒకటిన్నర గంటల్లో చేరుకోవచ్చని ఆయన చెప్పారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో, తూర్పు ఉత్తరప్రదేశ్‌కు బీహార్‌లోని ఛప్రా, పాట్నా, బక్సర్‌లతో మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని ఆయన తెలిపారు.

బల్లియా రైతుల కూరగాయలు లక్నో, వారణాసి, పాట్నా మండీలకు సులభంగా చేరుకోగలవని మంత్రి తెలిపారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా కూరగాయల ఉత్పత్తి చేసే రైతులు మూడు మల్టీ మోడల్ టెర్మినల్స్ వారణాసి, ఘాజీపూర్ మరియు హల్దియా నుండి ప్రత్యక్ష ప్రయోజనం పొందుతారని ఆయన చెప్పారు. చందౌలీ నుండి మోహనియా వరకు 130 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఉత్తరంలోని చందౌలీకి కనెక్టివిటీని కల్పిస్తుందని శ్రీ గడ్కరీ చెప్పారు. ఢిల్లీ-కోల్‌కతా జీటీ రోడ్డు గుండా బీహార్‌లోని కైమూర్ జిల్లా. సైద్‌పూర్ నుండి మర్దా రహదారి నిర్మాణంతో మౌ నుండి సైద్‌పూర్ మీదుగా వారణాసికి నేరుగా కనెక్టివిటీ ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ఇతర నగరాలతో మెరుగైన కనెక్టివిటీ కారణంగా రాష్ట్ర ఆర్థిక మరియు సామాజిక స్థితి మెరుగుపడుతుందని, అలాగే అజంగఢ్ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలు కొత్త కనెక్టివిటీని పొందుతాయని ఆయన అన్నారు. ఈ నందర్భంగా బల్లియా-అరా మధ్య 1500 కోట్ల వ్యయంతో 28 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ స్పర్ రోడ్డు ద్వారా కొత్త కనెక్టివిటీ మార్గాన్ని కూడా శ్రీ గడ్కరీ ప్రకటించారు.

# బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్స్ నిర్వహించిన 'ప్రయోగశాలల యోగ్యత, వాటి నిర్వహణ వ్యవస్థలు'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28'ప్రయోగశాలల యోగ్యత, వాటి నిర్వహణ వ్యవస్థలు' అనే అంశంపై, 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' (బీఐఎస్) శిక్షణ విభాగమైన 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ ఫర్ స్టాండర్డైజేషన్' (నిట్స్) నిర్వహించిన 13వ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో, 17 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధానంగా ఆఫ్రికన్, కరేబియన్, ఆసియా ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

నొయిడాలోని నిట్స్ ప్రాంగణంలో 3 వారాల పాటు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్నవారికి 'ఐఎస్‌వో/ఐఈసీ ? 17025:2017 పరీక్ష కోసం అవసరమైన అంశాలు, ప్రయోగశాలల క్రమాంకనం, వనరుల అవసరాల గురించి శిక్షణ ఇచ్చారు. దీంతోపాటు, ప్రయోగశాల పరీక్షలు, రిస్క్ నిర్వహణ, లీగల్ మెట్రాలజీ, క్రమాంకనం, కొలతల్లో తేడాలు, మంచి ప్రయోగశాల విధానాలు వంటివి వివరించారు. ప్రయోగశాల్లో జరిగే పరీక్షలను ప్రత్యక్షంగా చూసి, నేర్చుకునే అవకాశాన్ని కూడా కల్పించారు.

ప్రామాణికత, నాణ్యత హామీకి సంబంధించి వివిధ అంశాలపై శిక్షణనిచ్చే ప్రముఖ సంస్థ నిట్స్. 1968 నుంచి, భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఐటీఈసీ కార్యక్రమం కింద ఆసియా, ఆఫ్రికా, యూరప్, లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రామాణీకరణ, నాణ్యత హామీపై అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాలను ఈ సంస్థ ఏటా నిర్వహిస్తోంది.

నిర్వహణ వ్యవస్థలు, ప్రయోగశాలల నాణ్యత నిర్వహణ వ్యవస్థలపైనా శిక్షణ కార్యక్రమాలను నిట్స్ ద్వారా బీఐఎస్ నిర్వహిస్తోంది. అవి వరుసగా 2004, 2011 నుంచి ప్రారంభమయ్యాయి.

ప్రామాణికత, నాణ్యత హామీపై 2022 నవంబర్ 14 నుంచి 2022 డిసెంబర్ 9 వరకు నిర్వహించిన 53వ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలోనూ 14 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రకటనలు తప్పుదోవ పట్టించుకూడదు మరియు హ్యాష్‌ట్యాగ్‌లు లేదా లింక్‌ల సమూహంతో మిళితం కాకూడదు: కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28ప్రకటనల్లో హ్యాష్‌ట్యాగ్‌లు లేదా లింక్‌ల సమూహంతో మిళితం కాకూడదు అని ఈ రోజు ముంబైలో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సిఐ) అడ్వర్టైజింగ్ నిర్వహించిన బ్రాండ్ ఇన్‌ఫ్లుయెన్సర్ సమ్మిట్ 2023లో వర్చువల్ గా కీలకోపన్యాసం చేస్తూ భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. సమ్మిట్ బాధ్యతాయుతమైన ప్రకటనల పద్ధతులు మరియు వినియోగదారుల రక్షణ ప్రాముఖ్యతపై దృష్టి సారించింది.

చిత్రాలలో ఎండార్స్‌మెంట్‌ల కోసం డిస్‌క్లోజర్‌లను ఇమేజ్‌పై సూపర్మోస్ చేయాలని మరియు వీడియోలలో ఎండార్స్‌మెంట్‌లకు ఆడియో మరియు వీడియో ఫార్మాట్‌లలో బహిర్గతం చేయాలని అలాగే ప్రత్యక్ష ప్రసారాలలో బహిర్గతం నిరంతరం ప్రదర్శించబడాలి మరియు ప్రముఖంగా ఉంచాలని కార్యదర్శి తెలిపారు.

తయారీదారులు, సర్వీస్ ప్రొవైడర్లు, ప్రకటనదారులు మరియు ప్రకటనల ఏజెన్సీలు తమ ప్రకటనలు వినియోగదారులను తప్పుదారి పట్టించకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఆయన నొక్కి చెప్పారు. ప్రధాన ప్రసంగం బాధ్యతాయుతమైన ప్రకటనలు మరియు వినియోగదారుల రక్షణ యొక్క ప్రాముఖ్యతపై విలువైన అంశాలను అందించింది.

మద్దతు వ్యాపారాలు మరియు వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం మధ్య సమతుల్యతను సాధించడంలో కీలక పాత్రను శ్రీ.సింగ్ హైలైట్ చేశారు. చేయి చేయి కలపాలి అనే గౌరవనీయులైన ప్రధాని మోదీ పంచుకున్న సెంటిమెంట్‌ను ఆయన పునరుద్ఘాటించారు.

తప్పుదోవ పట్టించే ప్రకటనల నుండి రక్షణ కల్పించే భారత పార్లమెంట్ ఆమోదించిన వినియోగదారుల రక్షణ చట్టం 2019ని ఆయన ఉదహరించారు. మంచి మరియు చెడు ప్రకటనల మధ్య భేదం కలిగి ఉన్నారని మరియు వ్యాపారాల వృద్ధిని అడ్డుకోవడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, నైతిక ప్రమాణాలను పాటించేలా చూడడమేనని ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలో 75 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఉండగా అందులో 50 కోట్ల మంది సోషల్ మీడియా వినియోగదారులున్నారు. సాంప్రదాయ ప్రకటనల నుండి సోషల్ మీడియా ప్రకటనలకు మరియు బాధ్యతాయుతంగా నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను శ్రీ. సింగ్ గుర్తించారు. ప్రభావశీలులు మరియు సెలబ్రిటీలు తమ ప్రాతినిధ్య విశ్వసనీయతను ప్రభావితం చేసే ప్రకటనదారులతో ఏదైనా మెటీరియల్ కనెక్షన్‌లను బహిర్గతం చేయవలసిన అవసరాన్ని అతను నొక్కి చెప్పారు.

# 2023 అసెంబ్లీ ఎన్నికలే తాను పోటే చేసే చిట్టచివరి ఎన్నికలు

## - మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి సంచలన ప్రకటన

బెంగళూరు ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల ప్రకటనకు ముందే ప్రచారానికి దిగుతుండగా, జనతాదళ్ (సెక్యులర్) నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి (ఊఆ సంచలన ప్రకటన చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలే తాను పోటే చేసే చిట్టచివరి ఎన్నికలని, 2028లో తాను పోటీ చేయనని తెలిపారు. పంచరత్న ప్రచారంలో భాగంగా చెన్నెపట్నలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కుమారస్వామి మాట్లాడుతూ, తాను పోటీకి దూరమైనప్పటికీ రాజకీయాల్లో చురుకుగా ఉంటానని చెప్పారు.

"2028 అసెంబ్లీ ఎన్నికల్లో నేను పోటీ చేసేది లేదు. రాజకీయాలతో బాగా అలసిపోయాను. విశ్రాంతి అవసరం. అయిన ప్పటికీ, యాక్టివ్ పాలిటిక్స్‌కు ఎప్పటికీ దూరం కాను" అని కుమారస్వామి తెలిపారు. చన్నపట్న నుంచి పార్టీ క్యాడర్‌కు టిక్కెట్ ఇచ్చి, అతని విజయానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2018 ఎన్నికల్లో రామనగర, చన్నపట్న అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కుమారస్వామి పోటీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని కుమారస్వామి స్పష్టం చేశారు. 224 అసెంబ్లీ స్థానాల్లో 123 స్థానాలు గెలుచుకుని సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అవినీతికి వ్యతిరేకంగా జీరో టాలరెన్స్‌ని నిర్ధారించడానికి అలాగే ప్రపంచవ్యాప్తంగా అవినీతిని ఎదుర్కోవడంలో జీ20 కట్టుబాట్లను మరింత లోతుగా అమలు చేయాలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు జరిగిన మొదటి అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ మీటింగ్ (ఏసిడబ్ల్యూజి)లో అవినీతికి వ్యతిరేకంగా జీ-20 కట్టుబాట్లు మరియు అవినీతికి వ్యతిరేకంగా జీ-20 కట్టుబాట్లను మరింతగా పెంచడానికి భారతదేశం ఏకీకృత చర్యను పునరుద్ఘాటిస్తుందన్నారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో మార్చి 1 నుండి 3, 2023 వరకు జీ-20 జరుగుతుంది.

మొదటి అవినీతి వ్యతిరేక కార్యవర్గ సమావేశానికి ముందు విడుదల చేసిన ఒక ప్రకటనలో భారతదేశ జీ-20 ప్రెసిడెన్సీ అపూర్వమైన ఆర్థిక, భౌగోళిక రాజకీయ మరియు వాతావరణ సవాళ్లతో గుర్తించబడిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అయితే ప్రపంచ ఆర్థిక సంక్షోభ దృక్పథం మధ్య ఐఎంఎఫ్ మరియు ఇతర ప్రపంచ ఏజెన్సీలు వివరించిన విధంగా భారతదేశం ఒక ప్రకాశవంతమైన ప్రదేశంగా ఉద్భవించిందని, అందువల్ల, ఒత్తిడితో కూడిన సమస్యలపై ఉత్తర-దక్షిణ విభజనను తగ్గించడానికి భారతదేశం తన సరైన పాత్రను పోషిస్తుందని ఆయన అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్ధారించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా అవినీతిని ఎదుర్కోవడంలో జీ20 కట్టుబాట్లను మరింత సమర్థవంతంగా చేయడానికి భారతదేశం ఏకీకృత చర్యను పునరుద్ఘాటిస్తుందన్నారు. భారతదేశ జీ20 ప్రెసిడెన్సీ యొక్క థీమ్‌ను సూచిస్తూ - "వసుధైవ కుటుంబం" లేదా "ఒక భూమి. ఒక కుటుంబం. ఒక భవిష్యత్తు" పై డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో భారతదేశ జీ-20 ప్రెసిడెన్సీతో ముందుకు సాగడం కోసం డిఒపిటి మొదటి అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని నిర్వహిస్తోంది.

గురుగ్రామ్‌లో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 20 సభ్య దేశాలు, 10 ఆహ్వానిత దేశాలు మరియు 9 అంతర్జాతీయ సంస్థల నుండి 90 మంది ప్రతినిధులు అంతర్జాతీయ అవినీతి నిరోధక యంత్రాంగాలు వివరణాత్మక చర్చల్లో పాల్గొంటారని మంత్రి తెలిపారు. ప్రతినిధులు ప్రత్యేకంగా నిర్వహించబడిన యోగా సెషన్‌లు, చారిత్రక ప్రదేశాల సందర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు స్థానిక వంటకాల ద్వారా భారతదేశ సంస్కృతిని తెలుసుకుంటారని చెప్పారు.

2010లో జీ20 అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ (ఏసిడబ్ల్యూజి) ప్రారంభమైనప్పటి నుండి జీ 20 దేశాల అవినీతి నిరోధక కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేయడంలో ముందంజలో ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. జీ 20 ఏసిడబ్ల్యూజి సమావేశాలలో ఒక చైర్ (ప్రెసిడెన్సీ కంట్రీ) మరియు ఒక కో-చైర్ దేశం ఉంటాయి. జీ20 ఏసిడబ్ల్యూజి 2023 కో-చైర్ ఇటలీ. ప్రజాస్వామ్య తల్లిగా భారతదేశ జీ-20 ప్రెసిడెన్సీ సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రపంచ అవినీతి నిరోధక ప్రయత్నాలను వేగంగా ట్రాక్ చేయడం ద్వారా ఇతర 19 శక్తులతో ఐక్యంగా గ్లోబల్ సౌత్ వాయిస్‌గా మారడానికి సువర్ణావకాశాన్ని ఇచ్చిందని మంత్రి సూచించారు. అధ్యక్ష హోదాలో భారతదేశం జీ-20 దేశాలు భవిష్యత్ చర్యలను తీసుకురావడానికి, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్లను వేగంగా గుర్తించి, అప్పగించడం మరియు విదేశాల్లో ఉన్న వారి ఆస్తులను చట్ట పరిధిలోకి తీసుకురావడం వంటి అంశాలపై చర్చిస్తుంది.

వర్కింగ్ గ్రూప్ అనే అంశంపై డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ అవినీతి అనేది వనరుల ప్రభావవంతమైన వినియోగం మరియు మొత్తం పాలనపై ప్రభావం చూపే శాపమని మరియు పేద మరియు అట్టడుగు వర్గాలను అత్యంత తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఉద్ఘాటించారు. అవినీతి మరియు ఆర్థిక నేరాలకు వ్యతిరేకంగా చర్య తీసుకోవడం మరియు దొంగిలించబడిన ఆస్తుల రికవరీ కోసం అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం భారత ప్రెసిడెన్సీ లక్ష్యం. జీ20 ఏసిడబ్ల్యూజి సమాచారంపై చురుకైన భాగస్వామ్యాన్ని అన్వేషిస్తుందని, ఇప్పటికే ఉన్న పరస్పర న్యాయ సహాయ ఫ్రేమ్‌వర్క్‌ను మెరుగుపరచడం మరియు క్రిమినల్ విషయాలలో దేశీయ చట్టాన్ని అమలు చేసే అధికారుల మధ్య సమాచారాన్ని పంచుకోవడానికి మెకానిజమ్‌లను సరళీకృతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

అవినీతికి వ్యతిరేకంగా విస్తృత వ్యూహంలో రికవరీ మరియు దొంగిలించబడిన ఆస్తులను తిరిగి ఇవ్వడంలో ప్రాధాన్యత ఇవ్వడంలో జీ20 దేశాలకు భారతదేశ ఛైర్‌పర్సన్‌షిప్ మద్దతు ఇస్తుంది.

అసెట్-ట్రేసింగ్ మరియు ఐడెంటిఫికేషన్ మెకానిజమ్స్ ప్రభావాన్ని మెరుగుపరచడం, అక్రమ ఆస్తులను వేగంగా నిరోధించడానికి మెకానిజమ్‌లను అభివృద్ధి చేయడం మరియు ఓపెన్ సోర్స్ సమాచారం మరియు అసెట్ రికవరీ నెట్‌వర్క్‌ల సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం వంటివి కీలకమైన కేంద్రంగా ఉంటాయి. జీ20 దేశాల మధ్య అనధికారిక సహకార ప్రాముఖ్యత మరియు ఇప్పటికే ఉన్న సహకార యంత్రాంగాలను ఉపయోగించడంలో సభ్య దేశాల శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి వీలుగా నాలెడ్జ్ హబ్‌ను రూపొందించడం హైలైట్ అవుతుందని ఆయన తెలిపారు. పారదర్శక నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లు మరియు సమర్థవంతమైన సమగ్రతను డాక్టర్ జితేంద్ర సింగ్ ఎత్తి చూపారు.

అవినీతిని ఎదుర్కోవడానికి ఆర్నల్ కంట్రోల్ మెకానిజమ్‌లు ఈ సమయంలో అవసరం.

మొదటి ఏసిడబ్ల్యూజి సమావేశంలో భాగంగా ప్రభుత్వ రంగంలో అవినీతిని ఎదుర్కోవడానికి ఐసిటిని సద్వినియోగం చేసుకోవడంపై 'సైడ్ ఈవెంట్' కూడా ప్రపంచవ్యాప్తంగా అవినీతిపై పోరాటంలో ఐసిటి పాత్రను మరియు తగ్గించడానికి మరియు పరిష్కరించడానికి భారతదేశం అనుసరించిన కార్యక్రమాలను వివరించడానికి ప్రణాళిక చేయబడింది. అధిక పారదర్శకత కోసం సాధారణ ఐసిటి ప్లాట్‌ఫారమ్‌లను సృష్టించడం ద్వారా అవినీతిని నిరోధించడం, గుర్తించడం మరియు పోరాడటంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పాత్రను ప్రదర్శించడానికి పౌర-కేంద్రీకృత పాలన నమూనాను అమలు చేయడం నుండి భారతదేశం తన అనుభవాన్ని ఉపయోగించుకుంటుంది మరియు అనుభవాలను పంచుకోవడం మరియు ఉత్తమ అభ్యాసాలను సైడ్ ఈవెంట్‌లో ప్రదర్శించబడుతుందని ఆయన తెలిపారు.

1వ ఏసిడబ్ల్యూజి సమావేశం అవినీతికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించడానికి, విద్యను అందించడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు సివిల్ సొసైటీ 20, థింక్ ట్యాంక్ 20, ఉమెన్ 20 మరియు బిజినెస్ 20 వంటి ఫోరమ్‌ల అనుభవ ప్రయోజనాలను ఉత్తమంగా పొందుపరచడానికి సమిష్టి కృషిని రూపొందిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెనకబడిన వర్గాలకు పెద్దపీట.. మధుసూదన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా వెనుకబడిన వర్గాలకు ముఖ్యమంత్రి పెద్దపేట వేస్తున్నారని కర్నూలు స్థానిక సంస్థల మండలి అభ్యర్థి డాక్టర్ ఏ.మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆయన కర్నూలు ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు డాక్టర్. సంజీవ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుసూదన్ తన విజయానికి కృషి చేయాలని ఎంపీని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ? ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు పెద్దపీట వేశారన్నారు. విజయానికి వైస్సార్సీపీపార్టీ తరపున తన వంతు తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు.

# పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు వ్యక్తం

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణ ఉల్లంఘనలపై విధించిన జరిమానా చెల్లించకపోవడంపై సీరియస్ అయింది. మీ ఇష్టం వచ్చినప్పుడు చెల్లించడానికి పెనాల్టీ ఏమీ దానం కాదని వ్యాఖ్యానించింది. ఆదేశాలు అమలు చేయకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

పర్యావరణ ఉల్లంఘలను ధృవీకరిస్తూ రూ.24 కోట్లు జరిమానా విధించాలని గతంలో నిపుణుల కమిటీ సిఫార్సు చేసింది. ఇదిలా ఉంటే ప్రాజెక్టు వ్యయం ఆధారంగా గతంలో రూ. 242 కోట్లు ఎన్జీటి పెనాల్టీ విధించింది. అనంతరం ఎన్జీటి తీర్పును సవాలు చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. నిపుణుల కమిటీ ధృవీకరించిన జరిమానా రూ.24 కోట్లను చెల్లించాల్సిందేనని 17 అక్టోబర్ 2022న ఏపీ ప్రభుత్వానికి ధర్మాశాసనం ఆదేశాలను జారీచేసింది. ఇక రూ.242 కోట్లు పెనాల్టీ విధించాలా? లేదా? అన్నదానిపై విచారణ కొనసాగిస్తామని కోర్టు తెలిపింది. జరిమానా చెల్లింపుపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది

. జరిమానా చెల్లించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చింది. పురుషోత్త పట్నం రైతులకు ఆరేళ్లుగా నష్టపరిహారం ఇవ్వడం లేదని పిటిషనర్ల తరపు న్యాయవాది కె. శ్రవణ్ కుమార్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జోషీమఠ్ తరహాలో పోలవరం దగ్గర కూడా భూమిపైన చీలికలు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. తదుపరి విచారణలో అన్ని విషయాలను పరిశీలిస్తామని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సుందరేశ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ మూడు వారాలకు సుప్రీం వాయిదా వేసింది.


## FORM IV
(See rule 8)

| | |
|---|---|
| 1. Place of Publication | : HYDERABAD |
| 2. Periodicity of the Publication | : DAILY |
| 3. Printer's Name<br>Whether Citizien of India<br>(If foreigner, state the country of origin)<br>Address | : **VEENADAS**<br><br><br>: **VEENA DAS**<br>SRT-74,<br>Jawahar Nagar<br>Hyderabad-500 020 |
| 4. Publisher's Name<br>Whether Citizen of India | : **VEENA DAS**<br>: Yes |
| 5. Editor's Name<br>Whether Citizen of India<br>(If foreigner, state the country of origin)<br>Address | : **B. DEVA DAS**<br>: Yes<br>: -<br>: SRT-74,<br>Jawahar Nagar,<br>Hyderabad-500 020 |
| 6. Name and address of Individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the totoal capital. | :**VEENA DAS**<br>SRT-74,<br>Jawahar Nagar,<br>Ashok Nagar,<br>Hyderabad-500 020 |

I, **VEENA DAS** , herfeby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
VEENA DAS,
Publisher

March 1st 2023

# కర్ణాటకలోని శివమొగ్గలో రూ.3,600 కోట్లకుపైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ కర్ణాటకలోని శివమొగ్గలో రూ.3,600 కోట్లకుపైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. అలాగే శివమొగ్గ విమానాశ్రయాన్ని ప్రారంభించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. దీంతోపాటు శివమొగ్గలో రెండు రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇందులో శివమొగ్గ-షికారిపుర-రాణెబెన్నూరు కొత్త రైలుమార్గం, కోటగంగూరు రైల్వే కోచ్ డిపో ఉన్నాయి. అంతేకాకుండా రూ.215 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించే బహుళ రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. వీటితోపాటు జల్ జీవన్ మిషన్ కింద రూ.950 కోట్లకుపైగా వ్యయంతో చేపట్టే పలు గ్రామీణ పథకాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కూడా చేశారు. అటుపైన శివమొగ్గ నగరంలో రూ.895 కోట్లతో చేపట్టిన 44 స్మార్ట్ సిటీ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... ఒకే భారతం-శ్రేష్ఠ భారతం'పై అంకిత భావాన్ని నేటికీ సజీవంగా ఉంచిన ప్రముఖ జాతీయ కవి కువెంపు పుట్టిన గడ్డకు శిరసాభివందనం చేస్తున్నానని ప్రకటించారు. శివమొగ్గలో కొత్త విమానాశ్రయం ప్రారంభించడాన్ని ప్రస్తావిస్తూ- దీర్ఘకాలం ఎదురుచూసిన తర్వాత పౌరుల అవసరాలు నేడు నెరవేరుతున్నాయని వ్యాఖ్యానించారు. విమానాశ్రయాన్ని ఎంతో సుందరంగా, అద్భుతంగా నిర్మించడంపై వ్యాఖ్యానిస్తూ- కర్ణాటక సంప్రదాయాలు, సాంకేతికత సమ్మేళనానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇది కేవలం విమానాశ్రయం కాదని, యువత కలలకు రెక్కలు తొడిగే కార్యక్రమమని చెప్పారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 'ఇంటింటికీ కొళాయి నీరు' ప్రాజెక్టులు సహా రోడ్డు, రైలు ప్రాజెక్టుల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుల ప్రయోజనాలు పొందనున్న జిల్లాల పౌరులకు అభినందనలు తెలిపారు.

అనంతరం శ్రీ బి.ఎస్.యడ్యూరప్ప జన్మదినం నేపథ్యంలో ప్రధానమంత్రి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజా జీవితంలో ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు. శాసనసభలో ఇటీవల ఆయన చేసిన ప్రసంగం ప్రజాజీవితంలో ఉన్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందన్నారు. శ్రీ బి.ఎస్.యడ్యూరప్పకు గౌరవ సూచకంగా మొబైల్ ఫోన్ల ఫ్లాష్‌లైట్లను పైకెత్తి చూపాలని, ప్రధాని సూచించగా- ఆ మేరకు తమ సీనియర్ నేతపై ప్రేమాభిమానాలు కురిపిస్తూ ప్రేక్షకులు, ప్రజలు భారీగా స్పందించారు. కర్ణాటక రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతున్నదని ప్రధానమంత్రి అన్నారు. రైల్వే, రహదారి, విమాన-'ఐ' (డిజిటల్ సంధానం) మార్గాల ముందడుగుతో కర్ణాటక ప్రగతికి బాటలు పడ్డాయని ప్రధాని పేర్కొన్నారు. కర్ణాటక ప్రగతి రథాన్ని ద్వంద్వచోదక ప్రభుత్వం ముందుకు నడిపిస్తున్నదని ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో గ్రామాల నుంచి 2-3 అంచెల్లోని నగరాల దాకా విస్తృత ప్రగతిని ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. లోగడ నగరాలు కేంద్రంగా అభివృద్ధిపై దృష్టి పెట్టేవారని, నేడు రెండు ఇంజన్ల ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రగతి రథాన్ని నడిపిస్తున్నదని ఆయన వివరించారు. "ఈ విధమైన ఆలోచన విధానానికి శివమొగ్గ అభివృద్ధే నిదర్శనం'' అని ప్రధాని ఉదాహరించారు.

దేశంలో విమానయానంపై ఎన్నడూ లేనంతగా ఉత్సాహం పొంగుతున్న నేపథ్యంలో శివమొగ్గలో విమానాశ్రయం ప్రారంభమైందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ప్రయాణ విమానం కొనుగోలుకు ఎయిరిండియా ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్నదని ఆయన తెలిపారు. కాగా, 2014లో కాంగ్రెస్ పాలన సమయాన ఎయిరిండియా గురించి ఎప్పుడూ ప్రతికూల ప్రస్తావనే వచ్చేదని గుర్తుచేశారు. అలాగే అనేక కుంభకోణాలకు అదొక ప్రతీకగా ఉండేదని, నష్టదాయక వ్యాపార వ్యూహానికి మచ్చుతునకలా భావించబడేదని పేర్కొన్నారు. అదే ఎయిరిండియా ఇవాళ, విజయ శిఖరాలకు చేరుతున్న నవ భారత సామర్థ్యానికి ప్రతీకగా మారిందని చెప్పారు. భారత వైమానికి మార్కెట విస్తరణను ప్రస్తావిస్తూ- సమీప భవిష్యత్తులోనే దేశానికి వేలాది విమానాలు అవసరం కాగలవని, వాటిని నడిపించగల యువశక్తి కూడా వేల సంఖ్యలో కావాల్సి ఉంటుందని చెప్పారు. ఇక మనం నేడు విమానాలను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, భారత్‌లో తయారైన విమానాల్లో దేశ పౌరులు ప్రయాణించే రోజు ఎంతోదూరంలో లేదని ప్రధాని వ్యాఖ్యానించారు.

దేశంలో వైమానిక రంగం అనూహ్య విస్తృతికి దోహదం చేసిన ప్రభుత్వ విధానాల గురించి ప్రధానమంత్రి వివరించారు. గత ప్రభుత్వాల తరహాలో కాకుండా ప్రస్తుత ప్రభుత్వం చిన్న నగరాల్లో విమానాశ్రయాల నిర్మాణానికి ముందడుగు వేసిందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక 2014 వరకూ 7 దశాబ్దాల తర్వాత దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 మాత్రమేనని ప్రధాని గుర్తుచేశారు. కానీ, కేవలం గడచిన 9 సంవత్సరాల్లోనే అనేక చిన్న నగరాలను కలుపుతూ మరో 74 విమానాశ్రయాలు నిర్మితమయ్యాయని పేర్కొన్నారు. అలాగే హవాయి చెప్పులు ధరించే సామాన్యులు కూడా హవాయి జహాజ్ (విమానం)లో ప్రయాణించగలగాలనే తన దృక్పథానికి అనుగుణంగా సరసమైన విమాన ప్రయాణం కోసం 'ఉడాన్' పథకం ప్రారంభించడాన్ని ప్రధానమంత్రి గుర్తుచేశారు.

''ప్రకృతి సౌందర్యానికి, సంస్కృతికి, వ్యవసాయానికి పట్టుకొమ్మవంటి శివమొగ్గలో ఇవాళ ప్రారంభించిన కొత్త విమానాశ్రయం ఈ నగరాభివృద్ధికి కొత్త బాటలు వేస్తుంది'' అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. పశ్చిమ కనుమలు, పచ్చదనం, వన్యప్రాణుల అభయారణ్యాలు, నదులు, ప్రసిద్ధ జోగ్ జలపాతం, ఎలిఫెంట్ క్యాంప్, సింహధామ్‌లోని సింహాల సఫారీ, అగుంబే పర్వత శ్రేణులకు నిలయమైన మలెనాడు ప్రాంతానికి శివమొగ్గ ముఖద్వారమని ఆయన పేర్కొన్నారు. గంగానదిలో మునకవేయని, తుంగభద్ర నది నీటిని తాగని వారి జీవితం అసమగ్రమేననే నానుడిని ప్రధాని గుర్తుచేశారు. శివమొగ్గ సాంస్కృతిక సంపద గురించి మాట్లాడుతూ- జాతీయ కవి కువెంపుతోపాటు ప్రపంచంలో ఏకైక సజీవ సంస్కృత గ్రామం మట్టూర్సహా శివమొగ్గలోని అనేక భక్తివిశ్వాస కేంద్రాలను ప్రధాని ప్రస్తుతించారు. అలాగే స్వాతంత్ర్య సమరంలో ఇస్సూరు గ్రామ పోరాట స్ఫూర్తిని కూడా ఆయన ప్రస్తావించారు.

శివమొగ్గ వ్యవసాయ వైశిష్ట్యాన్ని వివరిస్తూ- దేశంలోని అత్యంత సారవంతమైన ప్రాంతాలలో ఇదొకటని ప్రధానమంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో వివిధ రకాల పంటలు ఆకట్టుకుంటాయని ఆయన అన్నారు. ఈ వ్యవసాయ సంపదకు రెండు ఇంజన్ల ప్రభుత్వం చేపడుతున్న పటిష్ట అనుసంధాన కార్యక్రమాలతో చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. ఇక కొత్త విమానాశ్రయం పర్యాటక రంగం ప్రగతికి, ఆర్థిక కార్యకలాపాల వేగానికి, ఉపాధి అవకాశాల సృష్టికి దోహదం చేస్తుందని ప్రధాని అన్నారు. రైలు మార్గం అనుసంధానంతో రైతులకు కొత్త మార్కెట్ల సౌలభ్యం కలుగుతుందని ఆయన చెప్పారు.

శివమొగ్గ - శికారిపుర-రాణిబెన్నూర్ కొత్త మార్గం నిర్మాణం పూర్తి అయితే హావేరి మరియు దావణగెరె జిల్లా లు కూడా లాభపడతాయి అని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు. ఈ మార్గం లో ఏ లెవెల్ క్రాసింగూ ఉండబోదు, దీనిత ఈ మార్గం సురక్షితమైన మార్గం గా మారుతుంది, ఇక్కడ రైళ్లు సాఫీ గా నడవగలుగుతాయి అని ఆయన తెలియ జేశారు.

కొద్దిసేపే నిలచి ఉండే స్టేశన్ గా ఉన్నటువంటి కోటగంగనూర్ స్టేశన్ సామర్థ్యం ఒక కొత్త కోచింగ్ టర్మినల్ నిర్మాణం అనంతరం ఊతాన్ని అందుకోగలదు అని ఆయన ప్రముఖం గా ప్రకటించారు. దీనిని ప్రస్తుతం 4 రైలు మార్గాలు, 3 ప్లాట్ ఫార్మ్ స్ మరియు ఒక రైల్ వే కోచింగ్ డిపో యుక్తం గా అభివృద్ధిపరచడం జరుగుతోంది అని ఆయన వెల్లడించారు. శివమొగ్గ ఈ ప్రాంతంలో విద్యబోధన కేంద్రం గా నిలుస్తోంది అని ప్రధాన మంత్రి అంటూ, పెరిగిన సంధానం శివమొగ్గ ను సందర్శించడాన్ని సమీప ప్రాంతాల విద్యార్థుల కు సులభతరం గా మార్చివేస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ఈ ప్రాంతం లో వ్యాపారానికి మరియు పరిశ్రమల కు కొత్త తలుపులను తెరుస్తుందని కూడా ఆయన తెలిపారు. "మంచి సంధాన సౌకర్యాల తో కూడిన మౌలిక సదుపాయాలు ఈ ప్రాంతం మొత్తంమీద సరిక్రొత్త ఉపాధి అవకాశాల ను సృష్టించనుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

శివమొగ్గ యొక్క మహిళల కు జీవించడం లో సౌలభ్యాన్ని సమకూర్చడం కోసం చేపట్టినటువంటి ఒక పెద్ద ప్రచార ఉద్యమమే జల్ జీవన్ మిశన్ అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. జల్ జీవన్ మిశన్ మొదలుపెట్టడాని కంటే ముందు శివమొగ్గ లో 3 లక్షల కుటుంబాల కు గాను 90 వేల కుటుంబాలు మాత్రమే నల్లా నీటి కనెక్శన్ లను కలిగివున్నాయి అని ప్రస్తుతం డబల్ ఎన్ జిన్ ప్రభుత్వం 1.5 లక్షల కుటుంబాల కు నల్లా నీటి కనెక్శన్ లను అందించిందని, మొత్తం కుటుంబాల కు ఈ సదుపాయాన్ని అందించేందుకు పనులు కొనసాగుతూ ఉన్నాయని ఆయన తెలిపారు. గడచిన మూడున్నరేళ్ల లో 40 లక్షల మంది నల్లా నీటి కనెక్శన్ లను అందుకొన్నట్లు చెప్పారు.

"డబల్ ఎన్ జిన్ ప్రభుత్వం గ్రామాల కు, పేద ప్రజలకు, మన మాతృమూర్తులు మరియు మన సోదరీమణుల కు చెందిన ప్రభుత్వం" అని ప్రధాన మంత్రి అన్నారు. టాయిలెట్ లు, గ్యాస్ కనెక్శన్ లు మరియు నల్లా ల ద్వారా మంచినీటి సరఫరా లను గురించి ప్రధాన మంత్రి ఉదాహరణలు గా చెప్తూ, మాతృమూర్తుల మరియు సోదరీమణుల ఇక్కట్టులు అన్నింటిని పరిష్కరించడం కోసం ప్రభుత్వం యత్నిస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి గొట్టపు మార్గం ద్వారా నీరు అందేటట్టు చూడడానికి డబల్ ఎన్ జిన్ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధి తో పాటుపడుతున్నది అని ఆయన స్పష్టంచేశారు.

ఆ తరహా అవకాశం వెతుక్కొంటూ రావడం భారతదేశం యొక్క స్వాతంత్ర్యం చరిత్ర లో ఇదే మొట్టమొదటిసారి మరి భారతదేశం యొక్క వాణి ప్రపంచ రంగస్థలం పైన వినవడుతున్నది అని ఆయన నొక్కిచెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఇన్ వెస్టర్ లు భారతదేశం లో పెట్టుబడి పెట్టాలని అనుకొంటున్నారు మరి ఇది కర్నాటక కు , ఇక్కడి యువజనులకు ప్రయోజనాల ను అందిస్తుంది అని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తూ, కర్నాటక ప్రగతి కై ఈ ప్రచార ఉద్యమం మరింత వేగాన్ని పుంజుకొంటుంది అని అందరికి బరోసా ను ఇచ్చారు. "మనం కలసి నడవాల్సివుంది. మనం కలసి ముందుకు పోవలసివుంది" అని అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారిలో కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మాయి, కర్నాటక పూర్వ ముఖ్యమంత్రి శ్రీ బి.ఎస్. యెడియూరప్ప, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోశి తో పాటు కర్నాటక ప్రభుత్వం లో మంత్రులు మరియు ఇతరులు ఉన్నారు.

శివమొగ్గ లో విమానాశ్రయాన్ని ప్రారంభించడం తో దేశవ్యాప్తం గా వాయుమార్గాల అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు ప్రధాన మంత్రి ఇస్తున్న ప్రాధాన్యం మరింత ఉత్తేజాన్ని అందుకొంటుంది. ఈ కొత్త విమానాశ్రయాన్ని దాదాపు గా 450 కోట్ల రూపాయల తో నిర్మించడమైంది. ఇందులోని పేసింజర్ టర్మినల్ బిల్డింగు గంట కు 300 మంది ప్రయాణికుల కు ఆశ్రయాన్ని ఇవ్వడమే కాకుండా మల్ నాడు ప్రాంతం లోని శివమొగ్గ, తదితర ఇరుగు పొరుగు ప్రాంతాల కు సంధానాన్ని మెరుగుపరుస్తుంది కూడా.

శివమొగ్గ లో రెండు రైల్ వే ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో శివమొగ్గ- శికారిపుర-రాణిబెన్నూరు కొత్త రైలుమార్గం, కోటిగంగూరు రైల్ వే కోచింగ్ డిపో లు ఉన్నాయి. ఈ కొత్త రైలుమార్గాన్ని 990 కోట్ల రూపాయల తో నిర్మించనుండగా ఇది బెంగళూరు-ముంబయి ప్రధాన మార్గం లో మల్ నాడు ప్రాంతాని కి మెరుగైన సంధానాన్ని కల్పిస్తుంది. శివమొగ్గ నుండి కొత్త రైళ్ల ప్రారంభానికి, బెంగళూరు తో పాటు మైసూరు లో మరమ్మతు సదుపాయాల లో రద్దీ ని తగ్గించడానికి వీలుగా శివమొగ్గ నగరం లోని కోటెగంగూరు రైల్ వే కోచింగ్ డిపో ను 100 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో అభివృద్ధి పరచడం జరుగుతుంది.

వీటితో పాటు బహుళ రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకూ ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. 215 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మించే ప్రాజెక్టుల లో బైందూరు-రాణిబెన్నూరు ను కలుపుతూ ఎన్‌హెచ్-766సి పరిధి లో శికారిపుర పట్టణం కోసం కొత్త బైపాస్ రోడ్డు ఒకటి. మెగరవల్లి నుండి ఆగుంబె దాకా ఎన్‌హెచ్-169ఎ విస్తరణ; ఎన్‌హెచ్-169 పరిధి లోని తీర్థహళ్లి తాలూకాలో గల భారతీపుర వద్ద కొత్త వంతెన నిర్మాణం వంటివి ఉన్నాయి.

ఈ కార్యక్రమం లో భాగం గా జల్ జీవన్ మిశన్ కింద 950 కోట్ల రూపాయల తో చేపట్టిన పలు గ్రామీణ పథకాల కు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయడంతో పాటు మరికొన్నిటికి శంకుస్థాపన కూడా చేశారు. వీటిలో గౌతమపుర సహా 127 గ్రామాల కు సంబంధించిన బహుళ-గ్రామ పథకం ప్రారంభోత్సవం ఒకటి కాగా, 860 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మించే మరో మూడు బహుళ-గ్రామ పథకాలు ఉన్నాయి. ఈ నాలుగు పథకాలు గృహాల కు నల్లా కనెక్శన్ లను అందిస్తాయి. ఈ పథకాల వల్ల 4.4 లక్షల మందికి పైగా ప్రజలు లబ్ధి పొందుతారని ఒక అంచనా ఉంది.

శివమొగ్గ నగరం లో 895 కోట్ల రూపాయల కు పైగా విలువైన 44 స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. వీటిలో 110 కి.మీ.ల పొడవైన 8 స్మార్ట్ రోడ్ ప్యాకేజీలు ఉన్నాయి; ఈ మేరకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ ఎండ్ కంట్రోల్ సెంటర్, బహుళ-స్థాయి ల కార్ పార్కింగ్; స్మార్ట్ బస్ శెల్టర్ ప్రాజెక్టు లు; ఘన వ్యర్థ పదార్థాల ఆధునిక నిర్వహణ వ్యవస్థ; శివప్ప నాయక్ పేలెస్ వంటి వారసత్వ ప్రాజెక్టుల ను ఇంటరాక్టివ్ మ్యూజియమ్ గా రూపొందించడం, 90 కన్సర్వెన్సీ లేన్ స్, పార్కుల ఏర్పాటు, రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు లు వీటిలో భాగం గా ఉన్నాయి

# రైతుల భరోసా పేరుతో అన్నదాతలను నిలువునా ముంచారు

## - మాజీ మంత్రి, టీడీపీ నేత కొల్లు రవీంద్ర

కృష్ణా ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వైసీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి, టీడీపీ నేత కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడారు. "రైతులను నిలువునా దగా చేస్తున్న జగన్.. రైతుల భరోసా పేరుతో అన్నదాతలను నిలువునా ముంచేశారు. ఎన్నికల ముందు రైతులకు 15 వేలు ఇస్తామన్నారు. ఎన్నికల తరువాత 7500 ఇస్తున్నారు. కేంద్రం ఇస్తున్న 6 వేలు కలుపుకొని 13,500 ఇస్తున్నామని డబ్బా కొడుతున్నారు. రైతు భరోసా పేరుతో జగన్ చెప్పేవన్నీ అబద్దాలే. రైతులకు వేల కోట్ల సాయం చేశామంటూ ఇచ్చిన ప్రకటనలన్నీ మోసం, మాయ. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉంది. ఇప్పటివరకు 3 వేలమంది రైతులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారు. ఎన్నికల ముందు ధరల స్థిరీకరణ నిధి అన్నారు. ఎంత మందికి ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో లేనిపోని షరతులు పెట్టి రైతులను రోడ్డున పడేశారు. ఏ పంటకు మద్దతు ధర లభించలేదు. ధాన్యం సేకరణకు 37 లక్షల టన్నులకు కుదించారు. జగన్ మరిన్ని అప్పుల కోసం మోటార్లకు, మీటర్లు పెట్టి రైతు మెడకు ఉరి బిగిస్తున్నారు. ఆక్వా రంగాన్ని నాశనం చేశారు. ఎన్నికల ముందు యూనిట్ 1.50 పైసలకు ఇస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 5.50 పైసలు చేశారు. ఆక్వా జోన్‌లు అని రైతులను నిలువునా ముంచారు. వ్యవసాయంలో క్రాప్ హాలిడే లాగా.. ఆక్వాలో కూడా హాలిడే ప్రకటిస్తున్నారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్ పది వేలు, ఇరవై వేలు వస్తుంటే ఇప్పుడు డెబ్బై వేలు, లక్ష వస్తుంది. రైతులు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. అక్రమ కేసులు పెడుతు న్నారు. ఇప్పటికైనా రైతులకు ప్రభుత్వం మాయమాటలు కాకుండా నిజాయతీతో వారికీ మద్దతుగా నిలవాలి. ప్రకట నలు కాకుండా రైతులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుం ది." అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# వైద్యం కోసం బాలింతల అవస్థలు.. 5 కిలోమీటర్లు బైక్‌పై ప్రయాణం

అమరావతి, ఫిబ్రవరి 28:ఆదివాసి బాలింత.. ఐదు కిలోమీటర్లు బైక్ పై ప్రయాణం. రెండు కిలోమీటర్లు నవ శిశువు (పాప)ను చేత్తో మోసుకుంటూ నడక ప్రయాణం ? వైద్యం కోసం బాలింత అవస్థలు.. ఈ ఘటన ఎక్కడ జరిగిందంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అనకాపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పిత్రి గడ్డ గ్రామం ఎత్తైన కొండల మధ్య 14 కుటుంబాలు 80 మంది జనాభా ఆదివాసి కోందు తెగ ఆదివాసి గిరిజనలు జీవనం సాగిస్తున్నారు. కొర్ర రూతు(20) సంవత్సరాలు గర్భవతి. 9 నెలలు నిండిన తర్వాత నిన్న సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతూ.. రాత్రి 8 గంటల సమయంలో ఫ్రీగా డెలివరీ అయింది. పాప జన్మించింది. ఆసుపత్రికి తీసుకురావాలంటే చిమ్మ చీకట్లో అడవిలో తీసుకొని రాలేకపోయి ఉదయం ఏడు గంటల సమయంలో భర్త అయిన కొర్రలక్ష్మణరావు తన కుటుంబ సభ్యులు రెండు బైకుల సహాయంతో బాలింతను ఆర్ల గ్రామం నుండి బైక్ పై తీసుకెళ్లి ఆర్ల గ్రామంలో నుండి ఆటోలో బుచ్చనీపేట ఖఊఅలో జాయిన్ చేయడం జరిగింది.

పిత్రి గడ్డ గ్రామంలో 25 మంది పిల్లలు ఉన్నారు. అంగన్వాడీ కేంద్రం లేదు.. కమ్యూనిటీ హెల్త్ వర్గం లేరు. ఈ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు అందరు కూడా గ్రామంలోనే డెలివరీ అవుతుంటారు. రోడ్డు సౌకర్యం లేక 2020 సంవత్సరంలో దగ్గర్లో ఉన్న జాజులు బంద.. పిత్రి గడ్డ గ్రామస్తులు సహితంగా ప్రతి ఇంటికి 3000 రూపాయల చొప్పున చందాలు వేసుకొని రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. బైకు అతి కష్టం మీద ప్రయాణించే అవకాశం ఉంది. విశాఖ పరిపాలన రాజధానిగా కాబోతున్నది.. అభివృద్ధి ఫలాలు తమకు అందరం లేదు.. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు అడవి మధ్యలో రాళ్ల రప్పల మధ్య అడవి తల్లి వడిలో పురుడు పోసుకున్న పరిస్థితి మా ఆదివాసి బిడ్డలకు నేటికీ దౌర్భాగ్య పరిస్థితి దాపురిస్తుంది. మా బిడ్డలకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకపోవడంతో రేషన్ కార్డులలో లేరు. జగనన్న నవరత్నాలు పథకాలు అందాలంటే.. రేషన్ కార్డులో పేర్లు ఉండాలి. కానీ నేటికీ కూడా మా పిల్లలకి లేవు. స్కూల్లో జాయినింగ్ చేయాలంటే రేషన్ కార్డులో పేర్లు ఉండాలి. మమ్మల్ని ఎవరూ పట్టించుకోరు. మా రోడ్డు కోసం ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అనకాపల్లి వారికి అనేక సార్లు ఫిర్యాదు చేసినం. పట్టించుకునే పరిస్థితి లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలి. రోడ్డు సౌకర్యం కల్పించాలి. బుచ్చింపేట పిపిసి పరిధిలో బర్త్ డే వెయిటింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఉగాది నాటికి రోడ్డు సౌకర్యం, అంగన్వాడి సెంటర్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ని నియమించకపోతే కొండ శిఖర గ్రామస్తులందరినీ కలుపుకొని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు డోలుయాత్ర ద్వారా తమ నిరసన తెలియజేస్తామని పిటిజి సంక్షేమ సంఘం తెలుపుతోంది. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ గోవిందరావు, గిరిజన సంఘ మండల కార్యదర్శి కొర్ర కృష్ణ డిమాండ్ చేశారు.

# నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం- కలగర శ్రీనివాస్



నిజామాబాద్, ఫిబ్రవరి 28:తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఒకవేళ అవినీతి జరిగిందని రుజువు చేస్తే కోటి రూపాయల జరిమానా కడతానని కమ్మ సంఘం పూర్వ అధ్యక్షులు కలగర శ్రీనివాస్ బహిరంగ సవాల్ విసిరారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ లో గల కమ్మ సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తనపై కొందరు కావాలనే సమావేశం ఏర్పాటు చేసి కమ్మ సంఘంలో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేకుల షెడ్డు మొండి గోడలతో ఉన్న కమ్మ సంఘం భవనాన్ని ఏసీ కళ్యాణ మండపం వరకు ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కమ్మ సంఘం అభివృద్దే ధ్యేయంగా పాటు పడినట్లు తెలిపారు. సంఘ అభివృద్ధికి తమ సొంత డబ్బులు వెచ్చించామే కానీ, ఎక్కడ కూడా ఒక్క రూపాయి అవినీతి జరగలేదని పేర్కొన్నారు. రూ.4 కోట్ల విలువైన స్థలం కేవలం ఒక వ్యక్తి రూ. 2కోట్లకే కొనుగోలు చేసి తమకు అన్యాయం చేశాడని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కమ్మ సంఘాన్ని ఆశ్రయించారని పేర్కొన్నారు.

ఈ సమస్యను పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేశామని వెల్లడించారు. ఇలాంటి కొన్ని విషయాలు మనసులో పెట్టుకొని కావాలనే తనపై తప్పు డు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1999 సంవత్సరంలో కమ్మ సంఘం స్థాపించామన్నారు. 2021లో సభ్యత్వం తీసుకున్న వారే తనపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో కమ్మ సంఘాలకు లక్షల రూపాయలు విరాళాలు ఇచ్చానని, అలాంటిది కమ్మ సంఘంలో అవినీతికి పాల్పడ్డానని అనడంలో అర్థం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్మ సంఘానికి 30 లక్షల ఆదాయం వస్తే కోట్ల రూపాయలు అవినీతి జరిగిందనడంలో అర్థం లేదని పేర్కొన్నారు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పూర్తి సాక్షాదారులతో తాను అవినీతికి పాల్పడినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు పునరావృతం చేస్తే కోర్టును ఆశ్రయించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పూర్వ ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ, కమ్మ సంఘం ప్రస్తుత అధ్యక్షులు కలగర వెంకటేశ్వరరావు, కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి కావూరి కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి వెనిగళ్ళ సురేష్, డైరెక్టర్లు గండు రాము చుండూరి నరేష్, అట్లూరి రవీంద్రనాథ్ ఠాగూర్, వేములపల్లి కిరణ్ కుమార్, మాజీ డైరెక్టర్ కాజా శివరా మకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చివరి అంచెకూ చేరిక విషయంలో ఆకాంక్షభరిత జిల్లాల కార్యక్రమం విజయవంతమైన నమూనాగా ఆవిర్భవించింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ 'చివరి అంచెకూ చేరిక'పై బడ్జెట్ అనంతర వెబ్- సదస్సునుద్దేశించి ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్ 2023లో ప్రకటించిన కార్యక్రమాల సమర్థ అమలుకు తగిన సలహాలు, సూచనల ను ఆహ్వానిస్తూ ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన 12 బడ్జెట్ అనంతర వెబ్-సదస్సులలో ఇది నాలుగోది. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ- పార్లమెంటులో బడ్జెట్‌పై చర్చ ప్రాముఖ్యాన్ని అంగీకరిస్తున్నప్పటికీ, ప్రభుత్వం మరో అడుగు ముందుకేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కొన్నేళ్లుగా బడ్జెట్ అనంతరం భాగస్వాములతో మేథోమథనం నిర్వహించే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అలాగే "సకాలంలో సేవలు, అమలు కోణంలో ఈ బడ్జెట్ అనంతర మేథోమథనం ఎంతో ముఖ్యమైనది. పన్ను చెల్లింపు దారుల ప్రతి పైసా సద్వినియోగానికి ఇది హామీ ఇస్తుంది" అని వ్యాఖ్యానించారు.

అభివృద్ధి సాధించాలంటే నిధుల తోపాటు రాజకీయ సంకల్పం కూడా ఉండాలని ప్రధాని అన్నారు. ఆకాంక్షిత లక్ష్యాల సాధనలో సుపరిపాలనకు ప్రాధాన్యంసహా నిరంతర పర్యవేక్షణ అవసరాన్ని నొక్కిచెప్పారు. కాబట్టి- "సుపరిపాలనకు మనం ఎంత ఎక్కువ ప్రాధాన్యమిస్తే- చివరి అంచెకు చేరే లక్ష్యాన్ని అంత సులువుగా సాధించగలం" అని స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో సుపరిపాలనకుగల శక్తిని వివరిస్తూ- మిషన్ ఇంద్రధనుష్, కరోనా మహమ్మారి వేళ రోగనిరోధకత పెంపు, టీకాలపై అనుసరించిన కొత్త విధానాలను ప్రధాని ఉదాహరించారు. ఈ నేపథ్యంలో చివరి అంచెకూ చేరిక, సంతృప్త స్థాయి విధానాలు పరస్పర పూరకాలని చెప్పారు.

మౌలిక వసతుల కల్పన కోసం పేదలు ఒకనాడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారని ప్రధాని గుర్తుచేశారు. ఇందుకు విరుద్ధంగా నేడు ప్రభుత్వమే పేదల ముంగిళ్లకు చేరువైందని వివరించారు. "ప్రతి ప్రాంతంలో.. ప్రతి పౌరుడికీ.. ప్రతి ప్రాథమిక సౌకర్యం కల్పనకు మనం నిశ్చయించుకున్న రోజున స్థానిక స్థాయి పని సంస్కృతిలో ఎంతటి పెనుమార్పు రాగలదో మనం చూడగలం. సంతృప్త విధానానికి ఆత్మ ఇదే. మన లక్ష్యం ప్రతి ఒక్కరినీ చేరుకోవడమే.. అప్పుడు వివక్ష, అవినీతికి తావుండదు. ఆ విధంగా మాత్రమే చివరి అంచెకూ చేరుకోవాలనే లక్ష్యాన్ని సాధించగలం" ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ విధానాన్ని వివరించే ఉదాహరణలలో పీఎం-స్వానిధి పథకం ఒకటని ఆయన ఉటంకించారు. ఇది వీధి వర్తకులను బ్యాంకింగ్ లావాదేవీలతో అనుసంధానించిందని గుర్తుచేశారు. అలాగే సంచార, పాక్షిక-సంచార తెగలు, నేరజాబితా నుంచి తొలగించబడిన వారికోసం అభివృద్ధి-సంక్షేమ బోర్డు ఏర్పాటు, దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల సార్వత్రిక సేవా కేంద్రాల ఏర్పాటు, 10 కోట్ల దూరవైద్య సేవలు వంటివి సంతృప్తి విధానానికి మరికొన్ని నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు.

గిరిజన-గ్రామీణ ప్రాంతాల చివరి అంచెకూ చేరాలనే మంత్రం దిశగా ఈ ఏడాది బడ్జెట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నదని ప్రధాని గుర్తుచేశారు. ఇందులో భాగంగా జల్ జీవన్ మిషన్‌కు రూ.వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 60 వేలకుపైగా అమృత సరోవరాల నిర్మాణం చేపట్టగా 30 వేలు ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. "దశాబ్దాలుగా ఇలాంటి సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న దేశపౌరుల జీవన ప్రమాణాలను ఈ కార్యక్రమాలు మెరుగుపరుస్తున్నాయి. ఇంతటితో మనం ఆగిపోయే పనిలేదు? కొత్త కొళాయి కనెక్షన్లు, నీటి వినియోగ ధోరణి ఒక యంత్రాంగాన్ని సృష్టించాలి. జల కమిటీని మరింత బలోపేతం చేయడానికి ఏంచేయాలో కూడా మనం సమీక్షించాలి" అని ఆయన అన్నారు.

పటిష్టంగా, అందుబాటు ధరతో ఇళ్ల నిర్మాణానికి మార్గాన్వేషణ దిశగా గృహనిర్మాణాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించే అంశంపై భాగస్వాములు చర్చించాలని ప్రధాని కోరారు. పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో ఆమోదయోగ్య సౌరశక్తి, సామూహిక గృహ నమూనాల ద్వారా ప్రయోజనం కోసం సులువైన మార్గాలను అన్వేషించాలన్నారు. దేశంలో పేదలకు గృహ నిర్మాణం కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.80 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇక గిరిజన సంక్షేమం గురించి ప్రస్తావిస్తూ- ''దేశం తొలిసారిగా గిరిజన సమాజంలోని సంపూర్ణ సామర్థ్యాన్ని వాడుకుంటోంది. తదనుగుణంగా ఈ బడ్జెట్‌లో గిరిజనాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వబడింది" అని ప్రధాని వెల్లడించారు. ఏకలవ్య ఆశ్రమ పాఠశాలల సిబ్బంది నియామకాలకు సమృద్ధిగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల అభిప్రాయాలను స్వీకరించాల్సిందిగా వెబ్-సదస్సులో పాల్గొన్నవారిని ప్రధాని కోరారు. ఈ పాఠశాలల విద్యార్థులు పెద్ద నగరాలను చేరే మార్గాలపైనా, వీటిలో మరిన్ని 'అటల్ టింకరింగ్ లేబొరేటరీల ఏర్పాటుతోపాటు అంకుర సంస్థల సంబంధిత అంశాలపై వర్క్ షాప్‌ల నిర్వహణపై చర్చించాలని కోరారు.

గిరిజన సమాజంలో అత్యంత వెనుకబడిన వారి కోసం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ మేరకు "దేశంలోని 200 జిల్లాల్లోగల 22వేలకుపైగా గిరిజన గ్రామాల్లో శరవేగంగా సౌకర్యాలు కల్పించాలి. అలాగే పాస్మండ ముస్లింల సమస్య పరిష్కారం కూడా ముఖ్యం. వారిలో 'సికిల్ సెల్' రుగ్మతను పూర్తిగా నిర్మూలించేందుకు ఈ బడ్జెట్‌లో కూడా ఒక లక్ష్యం నిర్దేశించబడింది. ఈ లక్ష్యాల సాధనకు 'యావద్దేశం' అనే విధానం అత్యవసరం. అందుకే ఆరోగ్య రంగంలోని ప్రతి భాగస్వామి వేగంగా పనిచేయాల్సి ఉంటుంది" అని ఆయన సూచించారు. చివరి అంచెకూ చేరిక విషయంలో ఆకాంక్షపూరిత జిల్లాల కార్యక్రమం విజయవంతమైన నమూనాగా ఆవిర్భవించిందని ప్రధాని తెలిపారు. ఈ విధానాన్ని మరింత ముందుకు తీసుకెళుతూ- ప్రతి జిల్లాకూ ఒకటి వంతున దేశంలోని 500 సమితుల ప్రగతి లక్ష్యంగా ఆకాంక్షభరిత సమితుల కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. "ఈ ఆకాంక్షభరిత సమితుల కార్యక్రమ విజయం కోసం మనమంతా జిల్లాల విషయంలో చేసినట్లుగా తులనాత్మక పారామితులను దృష్టిలో ఉంచుకుంటూ కృషి చేయాలి. అలాగే ప్రతి సమితి స్థాయిలో పరస్పరం ఆరోగ్యకర పోటీ వాతావరణం సృష్టించాలి" అని పిలుపునిస్తూ ప్రధాని తన ప్రసంగం ముగించారు.

# త్వరలో పెరుగనున్న మొబైల్ ఫోన్ల ప్రీ-పెయిడ్ ప్లాన్ల చార్జీలు

న్యూ డిల్లీ ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );త్వరలో మొబైల్ ఫోన్ల ప్రీ-పెయిడ్ ప్లాన్ల చార్జీల మోత మోగనున్నది. భారతీ ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ భారతి మిట్టల్ ఈ విషయమై సంకేతాలిచ్చారు. ఈ ఏడాది మధ్యలో అన్ని ప్రీ-పెయిడ్ ప్లాన్ల చార్జీలు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని బార్సిలోనాలో జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ)లో చెప్పారు. తమ కంపెనీ భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టిందన్నారు. కానీ టెలికం పరిశ్రమలో పెట్టిన పెట్టుబడులకు చాలా తక్కువ రిటర్న్స్ వస్తున్నాయన్నారు. దీన్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. కొద్ది మొత్తంలోనైనా చార్జీలు పెంచుతామని, పరిస్థితులు చక్కదిద్దేందుకు సరైన రీతిలో టారిఫ్‌లు పెంచడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆయా ప్లాన్లపై టారిఫ్ ఎంత పెంచుతారన్న విషయమై సునీల్ భారతీ మిట్టల్ క్లారిటీ ఇవ్వలేదు.ప్రతి యూజర్‌పై సగటు ఆదాయం అర్పు ప్రస్తుతం రూ.193 మాత్రమే ఉన్నది. దీన్ని రూ.300లకు పెంచాలని ఎయిర్‌టెల్ కోరుతున్నది. ప్రతి నెలా యూజర్ నుంచి సంపాదిస్తున్న ఆదాయంలో సగటు రెవెన్యూ..'అర్పు'. జనవరిలోనే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సహా దేశంలోని ఎనిమిది సర్కిళ్ల పరిధిలో ప్లాన్‌ల టారిఫ్‌లు ఎయిర్‌టెల్ పెంచేసింది. 28 రోజుల టారిఫ్ 57 శాతం పెంచి రూ.155 చేసింది. ఎనిమిది సర్కిళ్ల పరిధిలో కనీస రీచార్జి టారిఫ్ రూ.99 నిలిపేసింది. 200 ఎంబీ ఇంటర్నెట్, కాల్స్‌లో సెకన్‌కు 2.5 పైసలు చార్జీని ఈ ప్లాన్ కింద వసూలు చేస్తున్నది.

మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం దేశంలోని అన్ని సర్కిళ్ల పరిధిలో రూ.99 ప్లాన్‌ను ఎయిర్‌టెల్ నిలిపివేయనున్నది. అదే జరిగితే ఎస్సెమ్మెస్ సేవలు యాక్టివ్‌గా కొనసాగించాలని ప్రతి ఎయిర్‌టెల్ యూజర్ కనీసం రూ.155 ప్లాన్ రీచార్జి చేసుకోవాల్సిందే.

దేశంలో ఎయిర్‌టెల్‌కు 36.7 కోట్ల మంది యూజర్లు ఉన్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద టెలికం కంపెనీగా ఎయిర్‌టెల్ ఉంది. రిలయన్స్ జియోకు 42.1 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మూడో స్థానంలో ఉన్న వొడాఫోన్ ఐడియా 24.1 కోట్లు, బీఎస్ఎన్ఎల్‌కు 10.6 కోట్ల మంది యూజర్లు ఉన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీలో ఆక్టివ్ వేజ్ సీకర్స్‌లో కనీసం50 శాతం ఉపాధి పనులు కల్పించాలి.

-ప్రతివారం మొక్కలకు నీటి ట్యాంకర్లతో వాటరింగ్ చేయాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, ఫిబ్రవరి 28(నేటి నిజం ప్రతినిధి) గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో ఉన్న యాక్టివ్ వేజ్ సీకర్స్ లో కనీసం 50 శాతం మందికి ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ శాఖల అధికారులతో పటాన్చెరు జహీరాబాద్ ఆందోల్ నియోజకవర్గాలకు సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబలైజేషన్, పనుల గుర్తింపు, షేల్ఫ్ ఆఫ్ వర్క్స్, గ్రామపంచాయతీ ట్యాంకర్ల వినియోగం, నర్సరీలు,మొక్కల నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో యాక్టివ్ వేజ్ సీకర్స్ లో కనీసం 50 శాతం మంది కి తప్పనిసరిగా ఉపాధి హామీ పథకం లో పనులు కల్పించాలన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీ లు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ప్రస్తుతం పనులు చేసే సీజన్ అని, ముందుగా పనులు గుర్తించి, ఎస్టిమేషన్ చేసి ప్రతిపాదనలు పంపినట్లయితే, వెంటనే పనులు మంజూరు చేస్తారని తెలిపారు. శ్రమ శక్తి సంఘాలకు పనులు ఇవ్వడం, చేసిన పనులకు మెజర్మెంట్ చేసి పే ఆర్డర్ జనరేట్ చేసి , పేస్లిప్స్ ఇవ్వాలన్నారు. పనులు పూర్తయిన చోట వర్క్ సైన్ బోర్డ్స్ పెట్టాలని తెలిపారు.



ఏ పనులుకావాలో వాటిని గుర్తించాలని,ఎప్పుడూ 20 పనులు షెల్ఫ్ లోఉండాలన్నారు. కూలీలకు వెజ్ రేట్ పెరిగేలా పనులు జరగాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీ ఓలు ఎప్పటికప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశాలు నిర్వహించాలని, ఆయా అంశాలపై సమీక్షించాలని సూచించారు.

లేబర్ మొబలైజేషన్ బాగా చేస్తున్న ఎంపీడీవోలను, ఎంపీ ఓలను, పంచాయతీ కార్యదర్శులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

లక్ష్యాన్ని సాధించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి గ్రామ పంచాయతీలోని నర్సరీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బ్యాగులో మొక్క ఉండాలని, ఆ మొక్కల కు సంబంధించిన బోర్డు ఉండాలన్నారు.

హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ సజావుగా ఉండాలన్నారు. మొక్కలను సంరక్షిస్తే మొక్క చెట్టై మనల్ని రక్షిస్తుందని కలెక్టర్ హితవు పలికారు.

గ్రామపంచాయతీలలోని ట్యాంకర్స్ ద్వారా ప్రతివారం అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలకు వాటరింగ్ చేయాలని స్పష్టం చేశారు. కనీసం ప్రతివారం 10 నుండి 15 ట్యాంకర్ల ను మొక్కలకు వాటరింగ్ కోసం వినియోగించాలన్నారు. వంద శాతం పన్ను వసూలు కావాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు, ఏపీ వోలు, పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్

చౌటుప్పల్ ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేజీబీవీ చౌటుప్పల్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా సైన్స్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు పల్లె రవికుమార్ హాజరయ్యారు అతిథులుగా పిఎస్విజి ఫౌండేషన్ అధ్యక్షులు పాలకూర్ల మురళి గౌడ్, బొంగు జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ అంతే ఏమిటి శాస్త్ర సాంకేతిక విషయాల గూర్చి అనీక అద్భుతమైన విషయాలను వివరంగా వివరించారు. ఈ సంద్రబంగా విద్యార్థులను తయారుచేసిన సైన్స్ చిత్రాలను విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ ను చాట్స్ ను చూసి అభినందించారు. కేజీబీవీ ప్రత్యేక అధికారిని కె భవాని పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పిల్లలకు వివరించారు. పిల్లలు పెట్టిన సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పార్టీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పాలకూర మురళి గౌడ్ అందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కేటాయించాల్సిందే

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ డిమాండ్



కర్నూలు ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ కులగణన బీసీలకు క్రిమిలేయర్ ఎత్తివేతపైఢిల్లీ జంతర్మంతర్ వద్ద మార్చి లో ధర్నా ప్రదర్శన కు పెద్ద ఎత్తున బిసి హాజరు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలనిట్ట శ్రీనివాస్, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం బాబు, బిసి నాయకులు అన్వర్ హుస్సేన్, విజయ్, చిన్న బాబు, ఆనంద్ బాబు, దాస్, శివ, ఉదయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రయోగాలు చేసే దిశగా ఎదగాలి : స్మితా సబర్వాల్



యాదగిరి గుట్ట, ఫిబ్రవరి 28: విద్యార్థులు ప్రయోగాలు చేసే దిశగా ఎదగాలని, కొత్త ఆవిష్కరణలు రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ విద్యార్థులకు ఉద్బోధించారు. మంగళవారం ఆమె శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తో కలిసి భువనగిరి మండలం అనంతారం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో సీఎస్ఆర్ (కార్పొరేట్ సోసియో రెస్పాన్సిబిలిటీ) క్రింద తెలంగాణలో మొట్టమొదటిగా ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ల్యాబ్ లోని పరికరాలను, విద్యార్థుల నూతన ఆవిష్కరణలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుపైనే దృష్టిని సారించాలన్నారు. సైన్స్ లో ప్రయోగాలు, నూతన ఆవిష్కరణలు రూపొందించే దిశగా ఎదగాలని, ల్యాబ్‌లో అద్భుత పరికరాలు ఉన్నాయని,ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, డీఈవో నారాయణరెడ్డి, సర్పంచ్ మల్లిఖార్జున్, ఎంపీటీసవెంకటేశం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం లూటీ కేసులో అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్..




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28:రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి 10వ తేదీన జరిగిన ఏటీఎం దొంగతనం కేసులో ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ కే.నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగలను ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఎస్పి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాజాపూర్ లో గల టాటా ఇండిక్యాష్ ఏటీఎంలో ఈనెల 10వ తేదీన 7లక్షల 82 వేల రూపాయలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు వెల్లడించారు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఫిబ్రవరి 15వ తేదీన రాజాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా మంగళవారం బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఏటీఎం దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న పంజాబ్ రాష్ట్రం బటిండా జిల్లాకు చెందిన గుర్ గగన్ సింగ్, భూపేందర్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి విచారించగా అసలు విషయం బయటపడిందని ఆయన చెప్పారు. వీరిలో రష్ పాల్, సందీప్ సింగ్ అనే మరో ఇద్దరు వ్యక్తులు పరారిలో ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఈ అంతరాష్ట్ర దొంగలు ముఠాగా ఏర్పడి జల్సాలకు అలవాటుపడి విలాసవంతమైన జీవితం గడపడానికి ఏటీఎంలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడేవారని వివరించారు. వీరిపై గతంలో కూడా అనేక ప్రాంతాల్లో కేసులున్నాయని తెలిపారు. అయితే భూపేందర్ సింగ్ అనే నిందితుడు బీసీఏ కోర్స్ (బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్) పూర్తిచేసి ఏటీఎంలో నగదు లోడ్ చేయడంలో, మిషన్ లో రిపేర్ నైపుణ్యం కలిగి ఉండడమే కాక 15 సంవత్సరాలు ఏటీఎం టెక్నీషియన్ గా పని చేశాడన్నారు.

అందులో వచ్చే జీతం సరిపోక ఏటీఎంలో సాఫ్ట్వేర్ ను ఉపయోగించి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని ఏటీఎం మెషిన్ నగదు పెట్టే సమయంలో క్యాష్ బాక్స్ పాస్ వర్డ్ తెలుసుకునేందుకు వైఫై మైక్రో కెమెరా బిగించి కొంత దూరంలో ఉండి పాస్ వర్డ్ వీడియో ద్వారా సేకరించి దొంగతనాలకు పాల్పడ్డారని వెల్లడించారు. ఇదే తరహాలో ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం సమయంలో రాజాపూర్ ఏటీఎంలో నగదు లోడ్ చేసేటప్పుడు దొంగలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి క్యాష్ లోడ్ చేసి వెళ్లిన పది నిమిషాల్లోపే దొంగతనం చేసి 7,82,000 నగదు దోచుకెళ్లారని అన్నారు. తిరిగి ఆ క్యాష్ బాక్స్ ను అదే పరిజ్ఞానంతో క్లోజ్ చేయడం వల్ల ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వారు ఉపయోగించే కారు ఫాస్ట్యాగ్ ఆధారంగా దొంగలను గుర్తించామని పేర్కొన్నారు. కాగా పట్టుబడ్డ నేరస్తుల నుండి రూ.5 వేలు నగదు, ఒక కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ అన్నారు. వీరిపై పీడియాక్ట్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్నందుకుగాను డీఎస్పీ మహేష్, జడ్చర్ల రూరల్ సిఐ జములప్ప, సి సి ఎస్ సిఐ ఇఫ్తాకార్, బాలనగర్ ఎస్సై, రాజాపూర్ ఎస్సై లను అభినందించి రివార్డులను అందజేశారు.

# ఏప్రిల్ నాటికి ఉప్పల్ స్కై వాక్ సిద్ధం.. పరిశీలించిన అర్వింద్ కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 28:అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ జంక్షన్‌లో పాదచారుల భద్రతకు శాశ్వత భరోసా కల్పిస్తూ హెచ్ఎండీఏ అంతర్జాతీయ హంగులతో అకాశమార్గాన్ని (స్కైవాక్) నిర్మిస్తున్నది. రూ.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ స్కై వాక్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి ఉప్పల్ స్కై వాక్ అందుబాటులోకి వస్తుందని అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్ ప్రకటించారు.

మంగళవారం ఉదయం ఉప్పల్ స్కై వాక్ పనులను అర్వింద్ కుమార్ పరిశీలించి, తగు సూచనలు చేశారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ ఎక్స్ రోడ్డులో 660 మీటర్ల పొడవులో ఈ స్కై వాక్‌ను నిర్మిస్తున్నారు. మొత్తం 9 లిఫ్టులు, 3 ఎస్కలేటర్లను సిద్ధం చేశారు. ఈ స్కై వాక్ నుంచి నేరుగా మెట్రో స్టేషన్‌లోకి వెళ్లేలా మార్గాన్ని రూపొందించారు.

# అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం సంధర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గోవా మల్టీమీడియా ప్రదర్శనను ఏర్పాటు చేసింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, గోవా పనాజీలోని కదంబ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్టాండ్‌లో అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంపై మల్టీమీడియా ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ ఎగ్జిబిషన్‌ను నార్త్ గోవా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) నిధిన్ వల్సన్ ఈరోజు ప్రారంభించారు. మార్చి 3 వరకు ప్రదర్శన ప్రజలకు తెరిచి ఉంటుంది, ఎగ్జిబిషన్ లో సందర్శకులకు తృణధాన్యాల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఐ సీఏ ఆర్-సెంట్రల్ కోస్టల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కూడా ఈ కార్యక్రమంలో ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది, ఇక్కడ సందర్శకులు తృణధాన్యాల పై సబ్జెక్ట్ నిపుణులతో సంభాషించవచ్చు మరియు వాటి ప్రత్యక్ష నమూనాలను చూడవచ్చు. ఎగ్జిబిషన్ లో నాలెడ్జ్ పార్ట్‌నర్‌లుగా ఇన్‌స్టిట్యూట్ గోవా తృణధాన్యాలపై అవగాహన అందిస్తోంది, ఇందులో చారిత్రక మరియు ప్రస్తుత పరిస్థితుల యొక్క అవలోకనం కూడా ఉంది.

ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, క్యాన్సర్ సర్వైవర్ మరియు ట్రయాథ్లాన్ అథ్లెట్ అయిన ఎస్పీ నిధిన్ వల్సన్ తన ఆరోగ్యాన్ని మార్చడంలో తృణధాన్యాలు చాలా ముఖ్య భాగమని అన్నారు.

తన సొంత తృణధాన్యాల అనుభవాన్ని పంచుకుంటూ, అధికారి ఇటీవలి విజయవంతంగా పూర్తి చేసిన ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో తన శిక్షణలో తృణధాన్యాలు ఎలా కీలకమైన పాత్ర పోషించాయో వివరించారు. "గత 10 నెలలుగా, నా డిన్నర్ మరియు అల్పాహారం తృణధాన్యాలే అని ఆయన అన్నారు. నేను మొట్టమొదట మారటం చేసినప్పటి నుండి రాగి మాల్ట్ ప్రతిరోజూ నా డిన్నర్, దానితో నా బరువు పెరగకుండానే నా బలం మరియు శక్తి ఓర్పు గణనీయంగా మెరుగుపడింది", ఆరోగ్యకరమైన రేపటి కోసం తృణధాన్యాలను వారి ఆహారంలో చేర్చుకోవాలని సందర్శకులను ప్రోత్సహిస్తూ ఎస్ పీ మాట్లాడారు.

ఐ సీఏ ఆర్ - సెంట్రల్ కోస్టల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తృణధాన్యాల ఉత్పత్తి కొన్ని సంవత్సరాల్లో స్వల్పంగా మాత్రమే పెరిగింది. తృణధాన్యాలకు చాలా తక్కువ ఇన్‌పుట్‌లు అవసరమవుతాయి మరియు చాలా తక్కువ నీటిని వినియోగిస్తాయని, వాటిని సులభంగా రైతులు ఎలా పండించాలి అనే విషయం వివరించారు.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం:ఎస్పీ డా.వినీత్.జి

– డీ-మొబిలైజేషన్ పెరేడ్ నందు ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 28 (నేటినిజం ప్రతినిధి) :జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు జిల్లా సాయుధ దళ విభాగంలో జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల విధులు నిర్వర్తించే ఏఆర్ అధికారులు, సిబ్బందికి గత15 రోజులుగా మొబిలైజేషన్లో భాగంగా వారి విధులలో మరలా తిరిగి శిక్షణను పొందడం జరిగింది.

ముగింపు కార్యక్రమం అయిన డీ-మొబిలైజేషన్ కు మంగళవారం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఆధ్వర్యంలో ప్రణాళిక ప్రకారం ఈ




డీ-మొబిలైజేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ముందుగా ఎస్పీ జిల్లా సాయుధ బలగాల విభాగం తరపున పరేడ్ కమాండర్ ఆర్ఐ దామోదర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 04 ప్లాటున్స్ ద్వారా జరిగిన మొబిలైజేషన్ పరేడ్ ను ఎస్పీ వీక్షించారు. తరువాత జిల్లా డాగ్ స్క్వాడ్ నందు పని చేస్తున్న జాగిలాల ప్రతిభను ప్రదర్శించారు.

స్క్వాడ్ డ్రిల్,లాఠీ డ్రిల్,మాబ్ ఆపరేషన్ తదితర అంశాలపై ఏఆర్ సిబ్బంది తమ విధుల తీరును వ్యక్తపరుస్తూ గత 15 రోజులుగా వారు తీసుకున్న శిక్షణను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం యొక్క పాత్ర చాలా కీలకమని అన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరోక్షంగా,ప్రత్యక్షంగా ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లాలో వివిధ రకాల విధులను నిర్వర్తిస్తూ, సంవత్సరంలో ఒకసారి అందరూ కలిసి అట్టి విదులలో తమ అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణతో ముందుకెళ్లడానికి ఈ మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ప్రత్యక్షంగా,పరోక్షంగా పోలీస్ శాఖలో విధులను నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం జిల్లా సాయుధ విభాగంలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీలైనంత త్వరలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.




# బీజేపీ నేతల కేసుల్లో నోరుమెదపని దర్యాప్తు ఏజెన్సీలు : కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తే తాము భయపడమని మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ నేత సుప్రియ శ్రీనటె (అనీనిణతీవబబ) మండిపడ్డారు. పోలీసులు అసమర్ధులుగా వ్యవహరిసున్నారని కూడా ఆమె దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా అరెస్ట్ నేపథ్యంలో సుప్రియా శ్రీనటె ఈ వ్యాఖ్యలు చేశారు.సీబీఐ, ఈడీలు ఎన్నడూ బీజేపీ నేతలను విచారించలేదనేది అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. బీజేపీకి చెందిన నేతల కేసుల్లో కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు నోరు మెదపడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలకు దర్యాప్తు ఏజెన్సీలు సమన్లు జారీ చేసినప్పుడు ఆప్ నేతలు కూడా మౌనం దాల్చారని పేర్కొన్నారు.కానీ తాము ఆప్ నేతల్లా వ్యవహరించబోమని అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో దాదాపు ఎనిమిది గంటల పాటు ప్రశ్నించిన అనంతరం సిసోడియాను ఆదివారం సాయంత్రం అరెస్ట్ చేశారు. తమ ప్రశ్నలకు సమాధానాలు దాటవేయడంతో పాటు విచారణకు సహకరించనందున సిసోడియాను అరెస్ట్ చేసినట్టు సీబీఐ ఓ ప్రకటనలో పేర్కొంది.

# పాఠశాలలో తొలిమెట్టు అమలుపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు



ఖమ్మం, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాల మెరుగుదలకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మంరూరల్ మండలం చిన్నవెంకటగిరి మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు అమలుపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడం, వారికి చదవడం, రాయడం సులభతరం చేసేలా తొలిమెట్టు కార్యక్రమం చేపట్టి, అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మాసం విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, ఫలితాల ఆధారంగా బోధన చేపట్టాలన్నారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె అన్నారు.విద్యా సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం సైన్స్ డే ను పురస్కరించుకుని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ ను అదనపు కలెక్టర్ ప్రారంభించి, తిలకించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని, ఇట్టి కార్యక్రమాల్లో పాలుపంచుకొనేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎంపీడీఓ అశోక్, ఎంపిఓ శ్రీనివాసరావు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# క్రిష్ణవేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ, ఫిబ్రవరి 28: వేములవాడ పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల శాస్త్రీయ

ప్రాజెక్టు లను తయారుచేసి కనువిందును గొలిపారు. ఆస్ట్రోనాట్ వేషధారణ, రైతుబజారు రైతుల వేషధారణ అంతరిక్ష ప్రయోగశాల, శాస్త్రవేత్తలు కనిపెట్టిన వస్తువులతో ప్రదర్శన చేపట్టి, దృశ్యకులను అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీ కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయ బృంధం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ బ్యాటరీ పేలి వ్యక్తి మృతి

భోపాల్ , ఫిబ్రవరి 28: మొబైల్ ఫోన్ బ్యాటరీ పేలడంతో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లాలో ఓ వ్యక్తి మరణించాడు. జిల్లా కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలోని బాద్‌నగర్ పట్టణంలో ఈ విషాద ఘటన వెలుగుచూసింది. మృతుడిని 68 ఏండ్ల దయారాం బరోద్‌గా గుర్తించారు. దయారాం తన ఇంట్లోనే విగతజీవిగా పడిఉండటాన్ని గుర్తించారు. మృతుడి ముఖం, శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దయారాం బరోద్ తన స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లాల్సి ఉండగా అతడి ఫ్రెండ్ పలుమార్లు ఫోన్ చేసినా బరోద్ ఫోన్ లిఫ్ట్ చేయలేదు.దీంతో బరోద్ ఫ్రెండ్ నేరుగా అతడి ఇంటికి రాగా బరోద్ విగతజీవిగా పడిఉన్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహం వద్ద మొబైల్ ఫోన్ పీస్‌లు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. ఫోన్ చార్జింగ్‌లో ఉండగా అతడు ఎవరితోనో మాట్లాడుతున్నాడని, అదే సమయంలో బ్యాటరీ పేలిపోయిందని అనుమానిస్తున్నారు.

# ఎల్లమ్మ సిద్ధోగంలో డాక్టర్ గోలి మోహన్ ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం తాండ్యాల గ్రామంలో మంగళవారం జరిగిన ఎల్లమ్మ తల్లి సిద్ధోగానికి డాక్టర్ గోలి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ,గ్రామ ప్రజలు డాక్టర్ గోలి మోహన్ డప్పులతో ఊరేగింపుగా స్వాగతం పలికారు. అనంతరం ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ జాతరకు అన్ని విధాల సహకరించిన గోలి మోహన్ కు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ గంగ ప్రసాద్ మాట్లాడుతూ తాండ్యాల గ్రామానికి అందిస్తున్న సహకరంకు రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలందరూ వెనువెంట నిలుస్తారన్నారు. అనంతరం ఎంపీటీసీ కిరణ్ రావు మాట్లాడుతూ గోలి మోహన్ సేవల పట్ల కొనియాడారు. తదంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలందరిపై



ఉండాలని, చల్లగా చూడాలని మొక్కుకున్నారు. వేములవాడ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా సహకారాలు అందిస్తానని అన్నారు. గౌడ కులస్తులు ఈత చెట్లు, తాటి చెట్లు ఎక్కడం కాకుండా తమ పిల్లలను ఉన్నతమైన చదువులకు అమెరికా, లండన్ లాంటి దేశాలు పంపాలని సూచించారు. వృత్తిలో రాణిస్తూ గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. యువత ఊర్లో కాదు ఉద్యోగంలో ఉండాలని, అందుకు తాను ఎల్లవేళలా సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. కులమతాలు, పార్టీలకతీతంగా ఉండాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని సూచించారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో శాసనసభ సభ్యునిగా ముందుకు వస్తున్నానని, గ్రామ ప్రజలందరి దీవెనలు అందించాలని కోరారు. అనంతరం గ్రామ గౌడ సంఘ సభ్యులు డాక్టర్ గోలి మోహన్ ని శాలువాతో సత్కరించారు.

# పెళ్లిళ్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): పెళ్లిళ్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్న కర్ణాటక రాష్ట్రం గుల్బార్గ జిల్లా బోన్నాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు పట్టణ సీఐ వెంకటేష్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తాటిపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు అంకం లక్ష్మణ్ భార్య చనిపోయి ఒంటరిగా ఉండడంతో, లక్ష్మణ్ అవసరాన్ని ఆసరాగా తీసుకున్న నిందితుడు శివ కుమార్ ఇతర రాష్ట్రం నుండి అమ్మాయిని తెచ్చి పెళ్ళి చేస్తానని లక్ష్మణ్ వద్ద నుండి డబ్బులు తీసుకోని మోసగించాడు. దీంతో బాధితుడు లక్ష్మణ్ వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, శివ కుమార్ పైకేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెంకటేష్ పేర్కొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మకు బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): కథలాపూర్ మండలం తానీడ్రియాలలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం జాతరలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమ్మ వారి సిద్ధోగంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, మాజీ సర్పంచ్ నాగ మల్లేష్, అల్లూరి జనార్ధన్, పాలెపు రాజేష్, పానుగంటి సాగర్, బద్దం గంగారెడ్డి, బొమ్మెన ప్రవీణ్, బాల్క సంజీవ్, పానుగంటి గంగారాం, గంద్ర గంగరాజు,గౌడ సంఘం సభ్యులు, పొన్నం ప్రసాద్ గౌడ్, వుల్ల సత్యనారాయణ గౌడ్, ముష్కం తిరుపతి గౌడ్, మామిడిపెల్లి గంగాధర్ గౌడ్, కాసారపు జలందర్ గౌడ్, మామిడిపెల్లి గంగాధర్ గౌడ్, పంజాల మారుతి గౌడ్, అలకొండ జలందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

## -ఆకట్టుకున్న విద్యార్థుల శాస్త్రీయ ప్రదర్శనలు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సిక్కిరి దీప్తి, పాఠశాల ప్రిన్సిపాల్ సుదేష్ కుమారిలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు, పర్యావరణానికి సంబందించిన బొమ్మలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థిని విద్యార్థులకు వాటి యొక్క ఉపయోగం, వాటిని నష్టపరిస్తే జరిగే అనార్థాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యారిని, విద్యార్థులు ప్రదర్శించిన మూకీ డ్రామా చూపరులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ దీప్తి మాట్లాడుతూవిద్యార్థిని, విద్యార్థులు కష్టపడుతూ, ఇష్టపడుతూ చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోగలరని, అందుకోసం ప్రతి నిమిషాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డి జి ఎం లక్ష్మణ్ రావు, రీజినల్ ఇంచార్జి ముద్రకోలా రాజు, అకాడమిక్ కో–ఆర్డినేటర్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ వి శేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికలలో బిసిలకు 50% రిజర్వేషన్లు కల్పించండి

## - ప్రధానమంత్రి నరేంద్ర మోడికి ఎంపి ఆర్, కృష్ణయ్య బహిరంగ లేఖ

హైదరాబాద్ ఫిబ్రవరి 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలోబిసి లకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ,అలాగే బిసి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్, కృష్ణయ్య డిమాండ్ చేసారు.ఈ మేరకు ప్రదానమంత్రి నరేంద్ర మోడికి బహిరంగ లేఖ రాసారు.జాతీయ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఒఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ ప్రభుత్వ విజయవంతంగా ఒప్పించింది వెనుకబడిన తరగతుల రాష్ట్ర ప్రభుత్వానికి 50% అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థానాల రిజర్వేషన్ల కోసం ౣ అసెంబ్లీ మరియు ఒఖ అసెంబ్లీలో ౣ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించింది. పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం కొన్ని పథకాలు ఇవ్వడం మరియు బీసీలకు విద్య మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడం మాత్రమే సరిపోదు. బీసీలకు రాజకీయ అధికారం వచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి జరుతుంది. రాజకీయంగా బీసీలకు సీట్లు కేటాయించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ౣఅ/ౣ లకు చాలా కాలం క్రితమే రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వబడ్డాయి మరియు వారు వరుసగా 14% మరియు 7% రిజర్వేషన్లను ఉపయోగించుకుని పైకి వచ్చారు. ఎస్సీ/ఎస్టీలకు ఈ రిజర్వేషన్ల వల్ల రాష్ట్రపతి, ఉపప్రధాని, లోక్‌సభ స్పీకర్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి పదవులకు వెళ్లే అవకాశం ఏర్పడింది, అయితే జనాభాలో 54% ఉన్న బీసీలు ఇంతవరకూ రాలేదు. రిజర్వేషన్లు లేనందున రాజకీయ పార్టీలు. వెనుకబడిన తరగతులకు సీట్లు రిజర్వ్ చేయబడితే తప్ప, వారు ముందున్న తరగతులతో పోటీ పడలేరు.

వాస్తవాలను పరిశీలించండి. 2600 బిసి కులాలలో, స్వాతంత్ర్యం వచ్చిన ఈ 75 సంవత్సరాలలో కేవలం 65 కులాలు మాత్రమే పార్లమెంటు అసెంబ్లీలో ప్రవేశించారు. పార్లమెంటులో బీసీల బలం 15% కూడా లేదు, జనాభాలో 56% ఉన్నారు. 545 మంది ఎంపీలున్న పార్లమెంట్‌లో 110 మంది బీసీ ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఇందులో యూపీ బీహార్ మరియు తమిళనాడు నుంచి బీసీ ఎంపీలే ఎక్కువ.. 29 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ ఎంపీ కూడా లేడు.

భారత రాజ్యాంగం 121 సార్లు సవరించబడింది, కానీ జనాభాలో 54% ఉన్న వెనుకబడిన తరగతులకు విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ ప్రయోజనాలను అందించడానికి ఒక్కసారి కూడా సవరించబడలేదు.

మన దేశంలో సామాజిక వ్యవస్థ ప్రాథమికంగా కుల వ్యవస్థ పునాధులపై నిర్మించబడింది. రాజకీయ అధికారంలో అన్ని కులాలకు తగిన వాటా లభించకపోతే దేశం నిజమైన ప్రజాస్వామ్య గణతంత్రం కాజాలదు. రాజకీయ సీట్ల రిజర్వేషన్లు బీసీలకు అధికారానికి ప్రవేశ ద్వారం. అధికారం వారికి కల్పిస్తే గౌరవాన్ని, విశ్వాసాన్ని, అంగీకారాన్ని ఇస్తుంది మరియు సామాజిక అసమానతను తొలగిస్తుంది. వెనుకబడిన తరగతుల కష్టాలు, సమస్యలు, కష్టాలను దేశం దృష్టికి తీసుకెళ్లి, వారి అభివృద్ధికి పాలకులు సరైన చర్యలు తీసుకునేలా బిసిలకు అధికారం అందజేస్తుంది.

సొసైటీ యొక్క ప్రస్తుత సామాజిక–ఆర్థిక మరియు రాజకీయ నిర్మాణం వెనుకబడిన తరగతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రూపొందించబడింది. ప్రస్తుత నిర్మాణాని ఏర్పాటును మార్చడానికి శాసన సభలలో బీసీ లకు తగిన వాటా ఇవ్వడం చాలా అవసరం. రాజకీయ అధికారం అనేది తమ తరతరాలుగా పరిపాలిస్తున్న మరియు వారసత్వంగా వచ్చిన వ్యక్తులకు ఆస్తిపై హక్కుగా మారింది. కానీ ఇప్పుడు భారతదేశంలో ప్రజాస్వామ్యం ఒక సామాజిక మార్పు ప్రక్రియ ప్రారంభమైంది. కానీ భారతదేశంలో వ్యవసాయ రంగం లేదా పారిశ్రామిక రంగం లేదా సేవా రంగంలో ఉత్పాదక శ్రామిక శక్తిలో అత్యధికంగా ౣఅ లు ఉన్నారు. చట్టాన్ని రూపొందించే సంస్థలలో వారిని భాగస్వాములుగా చేసినప్పుడే న్యాయం జరుగుతుంది.

ఏ సమానత్వ సమాజంలోనైనా అధికారం గురించి మాట్లాడేటప్పుడు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అధికారం పంచబడాలి అంటే ఆర్థిక శక్తి, రాజకీయ శక్తి మరియు సామాజిక సాంస్కృతిక స్థితి మొదలైనవి, మన సమాజంలో ఈ మూడు రకాల అధికారాలపై ఉన్నత కులాలకు దాదాపు గుత్తాధిపత్యం ఉంది.స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, జనాభాలో 75 కోట్ల మంది ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, రాజకీయ జీవితంలో పెద్దగా పురోగతి లేదు. ఈ మెజారిటీ ప్రజలు అభివృద్ధి చెందకపోతే, భారతదేశం ఎలా అభివృద్ధి చెందుతుంది! వెనుకబడిన తరగతులకు ఎస్సీ/ఎస్టీల వలె రాజ్యాంగ హక్కులు లేనందున వారి అభివృద్ధి వేగంగా జరగడం లేదు. నిజానికి బీసీలకు రాజ్యాంగంలో స్పష్టమైన హక్కులు కల్పించకపోవడమే వెనుకబాటుతనానికి, ఘోర తప్పిదానికి మూలకారణం. రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు, ౣఅ/ౣల పట్ల పూర్తి శ్రద్ధ వహించారు మరియు ఒక ప్రముఖ ముస్లిం నాయకుడు మైనారిటీల పట్ల శ్రద్ధ వహించారు మరియు రాజ్యాంగంలో వారి కోసం ప్రత్యేక ఆర్టికల్‌లను చేర్చారు. కానీ బీసీల కోసం పోరాడేందుకు అప్పట్లో అలాంటి నాయకులు లేరు. నేటికీ దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధి, బీసీల ప్రగతి కోసం ఏ ఎమ్మెల్యే/ఎంపీ కూడా చట్టసభల్లో మాట్లాడడం లేదు. వెనుకబడిన తరగతుల నుంచి ఎమ్మెల్యే/ఎంపీలు వచ్చినప్పుడే మన దేశంలో బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కుల గురించి చర్చ జరుగుతుంది. కాబట్టి బీసీలకు రాజకీయ స్థానాల్లో రిజర్వేషన్లు తప్పనిసరి. వెనుకబడిన తరగతులకు సీట్లు రిజర్వ్ చేయబడని పక్షంలో, బీసీ అభ్యర్థులు ఆర్థికంగా, ధన ప్రభావంతో, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మరియు సామాజికంగా కూడా చాలా బలంగా ఉన్న ముందరి కులాల అభ్యర్థులతో పోటీ పడలేరు.

ప్రధాన రాజకీయ పార్టీలు ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టగల అభ్యర్థులకు సీట్లు ఇస్తాయి. బీసీలకు సీట్లు కేటాయిస్తే ఈ పార్టీలు బీసీ అభ్యర్థులనే ఎంచుకోవాలి. బీసీ అయినంత మాత్రాన ఏ పార్టీ అభ్యర్థి గెలిచినా పర్వాలేదు. ౣఅ ఓఖలు లేదా ఓఒంలు మన దేశాన్ని నిజమైన ప్రజాస్వామ్యం అని పిలవడానికి 54% వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరం ఉంది.

చాలా ప్రధాన పార్టీలు కొందరు బీసీ నేతలకు కొన్ని అప్రధానమైన శాఖలు ఇచ్చి తమ ప్రచారానికి వాడుకుని మోసపోయిన బీసీలను ఒప్పించడాన్ని మేము సమర్థించడం లేదు. ఇలాంటి చీప్ జిమ్మిక్కులు బీసీల సమస్యలను పరిష్కరించవు మరియు భారత జనాభాలో 54% ఉన్న బీసీల వెనుకబాటుతనాన్ని తొలగించవు. కానీ సామాజిక వెనుకబాటుతనానికి వ్యతిరేకంగా ప్రభుత్వం వైపు నుండి సానుకూల మరియు ఖచ్చితమైన ప్రయత్నాలతో పోరాడాలని మనం గుర్తించాలి. మన దేశంలో ప్రభుత్వంలో స్థానం మరియు రాజకీయ పదవులు ఎల్లప్పుడూ ప్రతిష్ట మరియు అధికారానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ప్రభుత్వ సేవలు మరియు రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యాన్ని పెంచడం ద్వారా, మేము వారికి ఈ దేశ పాలనలో తక్షణమే భాగస్వామ్య భావన కల్పిస్తాము. వెనుకబడిన తరగతి అభ్యర్థి కలెక్టర్ లేదా పార్లమెంటు సభ్యుడు లేదా క్యాబినెట్ మంత్రి అయినప్పుడు, అతని స్థానం నుండి వచ్చే భౌతిక ప్రయోజనాలు అతని కుటుంబ సభ్యులకు మాత్రమే పరిమితం చేయబడతాయి. కానీ ఈ దృగ్విషయం నుండి మానసిక స్పిన్ ఆఫ్ విపరీతమైనది; ఆ వెనుకబడిన తరగతి అభ్యర్థి మొత్తం సమాజం సామాజికంగా ఉన్నతమైనదని భావిస్తారు. కమ్యూనిటీకి ఎటువంటి స్పష్టమైన ప్రయోజనాలు ప్రవహించనప్పటికీ, ఇప్పుడు "అధికార కారిడార్లలో" దాని "సొంత మనిషి" ఉన్నారనే భావన ఆ సమాజానికి నైతిక బూస్టర్‌గా పనిచేస్తుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రతి వ్యక్తికి మరియు సమాజానికి ఈ దేశంలోని రాజకీయ అధికార శ్రేణులలో పాల్గొనడానికి చట్టబద్ధమైన హక్కు మరియు ఆకాంక్ష ఉంది. దేశ జనాభాలో దాదాపు 54% మందికి ఈ హక్కు దాదాపుగా తిరస్కరణకు గురయ్యే ఏ పరిస్థితినైనా తక్షణమే సరిదిద్దాలి.

వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు మరియు ఇతర సంక్షేమ చర్యల యొక్క ప్రధాన ప్రయోజనాలు వెనుకబడిన వర్గాలలోని మరింత అభివృద్ధి చెందిన వర్గాలచే మూలకు చేరుకుంటాయన్నది కొంత పాక్షిక నిజం. కానీ, ఇది విశ్వవ్యాప్త దృగ్విషయం కాదా? అన్ని సంస్కరణవాద నివారణలు క్రమానుగత ప్రవణతతో పాటు నెమ్మదిగా పునరుద్ధరణతో పోరాడాలి; సామాజిక సంస్కరణలో క్వాంటం జంప్‌లు లేవు. పైగా, మానవ స్వభావం ఏమిటంటే, "కొత్త తరగతి" చివరికి వర్గరహిత సమాజాలలో కూడా ఉద్భవిస్తుంది. రిజర్వేషన్ యొక్క ప్రధాన యోగ్యత ఏమిటంటే, మిగిలిన భారతీయ సమాజం అన్ని రకాల అసమానతలకు గురవుతున్నప్పుడు బీసీల మధ్య సమానత్వాన్ని ప్రవేశపెట్టడం కాదు. కానీ రిజర్వేషన్లు ఖచ్చితంగా సేవలపై ఉన్నత కులాల పట్టును తొలగిస్తాయి మరియు సాధారణంగా ౣఅ లు ఈ దేశ వ్యవహారాలను నడపడంలో భాగస్వామ్య భావాన్ని కలిగి ఉంటారు. వారి సామాజిక మరియు సాంస్కృతిక వైకల్యాల కారణంగా, బిసిలు వెనుకబడిన కులాల ప్రజలతో బాగా పోటీ పడలేరు. కానీ, మరోవైపు, సమాజంలోని వెనుకబడిన వర్గాల బాధలు మరియు సమస్యలపై ప్రత్యక్ష జ్ఞానాన్ని కలిగి ఉండటం వల్ల వారికి గొప్ప ప్రయోజనం ఉంటుంది.

బీసీలకు రిజర్వేషన్ల వల్ల ఇతరుల గుండెల్లో మంట పుట్టిందనేది కచ్చితంగా నిజం. అయితే ఈ గుండె దహనం అనే వాస్తవం సామాజిక సంస్కరణకు వ్యతిరేకంగా నైతిక వీటోగా పనిచేయడానికి అనుమతించబడాలి. దేశ జనాభాలో 20% కంటే తక్కువ ఉన్న ఉన్నత కులాలు మిగిలిన వారిని అన్ని రకాల సామాజిక అన్యాయాలకు లొంగదీసుకున్నప్పుడు, అది అట్టడుగు కులాల గుండెల్లో దడ పుట్టించింది. కానీ ఇప్పుడు నిమ్న కులాలు అధికారం, ప్రతిష్టల వాటాను అడుగుతున్నందున, ఇది పాలక వర్గాలకు గుండెల్లో మంటను కలిగిస్తుందనే విజ్ఞప్తిపై ఆందోళన వ్యక్తమవుతోంది. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ముందుకు వచ్చిన అన్ని వాదనలలో, పూర్తిగా వితండవాదంలో 'గుండె దహనం' గురించి ఈ వాదనను మించినది ఏదీ లేదు.

వెనుకబడిన తరగతులకు బాకీ ఇవ్వకుండా సామాజిక న్యాయం సాధించలేం.ప్రభుత్వం ద్వారా రాజకీయ అధికారంలో భాగస్వామ్యం. రాజ్యాంగం వెనుకబడిన తరగతులకు సామాజిక న్యాయం మరియు వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ సిఫార్సు చేసింది.

వెనుకబడిన తరగతులకు రాజకీయాలలో అధికార వాటా ఇవ్వకపోతే, ఈ వర్గాలు సామాజికంగా మరియు ఆర్థికంగా పురోగమించలేవు. ఆకలితో, పేదరికంతో బాధపడుతున్న ప్రజలు అధికారంలోకి రావాలి, లేకపోతే, ఈ కీలకమైన మార్పులు మన సమాజంలో సాధ్యం కాదు. ఈ అణగారిన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లభిస్తే పేదరికం, ఆకలి, అజ్ఞానం, అమాయకత్వం నిర్మూలనకు చట్టాలు తీసుకురాగలుగుతారు. ప్రపంచంలో మన దేశానికి పురోగతి మరియు శ్రేయస్సు అవసరం కాబట్టి, జనాభాలో 54% ఉన్న వెనుకబడిన తరగతులు కూడా అభివృద్ధి చెందాలి. లేకుంటే భారత్ ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న లక్ష్యం నెరవేరదు. ఇందుకోసం ప్రతి భారతీయుడు ద్వేషాన్ని, వివక్షలను వీడి కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడాలి. సామాజిక సంస్కరణను తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. శాసనసభలు మరియు పార్లమెంట్‌లలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల ఆవశ్యకతను మేము పునరుద్ఘాటిస్తున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా, జనాభాలో 54% ఉన్న వెనుకబడిన తరగతులకు శాసనసభలో 15% ప్రాతినిధ్యం కూడా ఇవ్వలేదు. 2600 కంటే ఎక్కువ కులాలు వెనుకబడిన తరగతులుగా గుర్తించబడినప్పటికీ, ఇప్పటివరకు 2550 వెనుకబడిన కులాలు పార్లమెంటులోకి లేదా ఏ రాష్ట్ర అసెంబ్లీలోకి ప్రవేశించలేదు.

జనాభాలో మెజారిటీ అంటే వెనుకబడిన తరగతులు రాజకీయ అధికారంతో సాధికారత పొందితేనే నిజమైన స్వాతంత్ర్యం ప్రజలకు అందుతుంది. నిర్ణయాధికారులుగా మారితే తప్ప వెనుకబడిన తరగతులకు సామాజిక, ఆర్థిక న్యాయం జరగదు. దురదృష్టవశాత్తు మన ప్రజాస్వామ్యం ఈ అంశంలో ఘోరంగా విఫలమైంది. సమాజంలోని ధనిక మరియు ఉన్నత వర్గాలు, లక్షలు మరియు కోట్లు ఖర్చు చేయడం ద్వారా భారతీయ రాజకీయాల్లో తమ రాజకీయ మైలేజీని పొందగలుగుతారు. ఆర్థికంగా వెనుకబడిన వెనుకబడిన వర్గాలు రాజకీయంగా ఎదగలేకపోతున్నారు. వెనుకబడిన తరగతుల అభ్యర్థులు పోటీ చేయడానికి ఆర్థికంగా ధీటుగా లేరు అనే ఒకే ఒక్క కారణంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఎన్నికల బరిలోకి దిగేందుకు ముందుకు రావడం లేదు. వెనుకబడిన తరగతులకు డబ్బు ఎక్కడిది? కష్టపడి పని చేసే ఈ వర్గాలు, తమ రెండు పూటలా కష్టపడే వారు ఈ సమాజంలో డబ్బును పొందేదెప్పుడు? వారు ధనిక, ఉన్నత ఉన్నత వర్గాలతో పోటీ పడలేరు. విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ హోదా వంటి అన్ని రంగాలలో వారు గత 2000 సంవత్సరాలుగా ఈ రకమైన వివక్షకు గురవుతున్నారు. భారీ వివక్షను తొలగించేందుకు అణచివేయబడిన ఈ తరగతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి. వెనుకబడిన తరగతులు ధనిక ఉన్నత వర్గాలతో పోటీ పడాలని చెప్పడమే కాదు. సహజ న్యాయం కోసం పోటీ ఇద్దరు సమానుల మధ్య ఉండాలి మరియు అసమానతల మధ్య కాదు. వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే, వారు అభివృద్ధి చెందలేరు మరియు వారికి సహజ న్యాయం అందించలేరు.

వెనుకబడిన తరగతులకు చట్టసభలు మరియు ప్రభుత్వ యంత్రాంగంలో రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేయడం అధికారం మరియు హోదాను అనుభవించడం కోసం కాదు. సమాజంలో వారి దీర్ఘకాల వాటాను కలిగి ఉండటం మరియు నిజంగా ఉపయోగకరమైన అణగారిన తరగతుల చట్టాల నిర్ణయంలో పాల్గొనడం ఏకైక అంతిమ లక్ష్యం.

ఏ సమానత్వ సమాజంలోనైనా, సమాజంలోని అన్ని వర్గాల మధ్య అధికారం సమానంగా పంచబడాలి. మనం అధికారం గురించి మాట్లాడేటప్పుడు, మన సమాజంలో ఆర్థిక శక్తి, రాజకీయ శక్తి మరియు సామాజిక సాంస్కృతిక స్థితి మొదలైనవి. ఈ అన్ని రకాల అధికారాలపై దాదాపు గుత్తాధిపత్యం అగ్రవర్ణాల వారిదే. అందుకే అధికారంలో ఇవ్వడానికి బి.సి. పార్లమెంటులో బిల్లు పెట్టి వెనుకబడిన తరగతులకు అసెంబ్లీ మరియు పార్లమెంట్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రధాన మంత్రిని కోరారు.

# పల్లె ప్రగతికి భారీగా నిధులు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 28: దేశంలోని ఏ రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ‘ మన ఊరు –మన ప్రభుత్వం–మన పథకాలు’ కార్యక్రమంలో భాగంగా చందంపేట గ్రామంలో రూ. 2. 52కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని అన్నారు. పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని వెల్లడించారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డిండి ప్రాజెక్టు నీరు చందంపేట, నేరడుగొమ్ము మండలాల చెరువులు నింపిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను సూచించారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.